అనుదినం జనస్వరం
నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
నల్లగొండ, సూర్యాపేట, యాదాద్రిభువనగిరి
మంగళవారం 14 మార్చి 2023

విద్యాభివృద్ధికి దివీస్ కృషి అభినందనీయం



నవతెలంగాణ-చౌటుప్పల్

విద్యాభివృద్ధికి దివీస్ కృషి అభినందనీ యమని మున్సిపల్ చైర్మెన్ వెన్‌రెడ్డి రాజు అన్నారు. సోమవారం మున్సిపల్ పరిధిలోని లింగోజిగూడెంలోని ప్రభుత్వ ఉన్నత, ప్రాథమిక పాఠశాలలోని విద్యార్థులకు దివీస్ పరిశ్రమ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన నోట్ బుక్స్, వాటర్ బాటిళ్లు, బ్యాగులు, హార్లిక్స్ ప్యాకెట్స్, షూ, సాక్స్ అందజేశారు. అంతకుముందు విద్యార్థులకు వైద్య పరీక్షలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ బండమీది మల్లేశం, డాక్టర్ శశిధర్, దివీస్ అధికారులు వల్లూరి వెంకటరాజు, సాయికృష్ణ, వెంకటేశ్వర్లు, ఉపాధ్యాయులు, వైద్యులు పాల్గొన్నారు.

అజ్మీర్ దర్గాను సందర్శించిన గొంగిడి దంపతులు

నవ తెలంగాణ -ఆలేరుటౌన్



అజ్మీర్ దర్గాను రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆలేరు శాసనసభ్యురాలు గొంగిడి సునీత, డీసీసీబీచైర్మెన్ గొంగిడి మహేందర్‌రెడ్డి సోమవారం సందర్శించారు. దట్టి, వస్త్రాలు, ఇతర పూజ సామగ్రి నిన మర్పించారు. ప్రత్యేక పూజలు నిర్వహించారు. అజ్మీర్ దర్గా నిర్వాహకులు వారికి ప్రత్యేకంగా స్వాగతం పలికారు.

దేశంలో బీజేపీ పాలన ప్రమాదకరం





- దేశాభివృద్ధికి బీజేపీ పెద్ద ఆటంకం
- బీజేపీని ఓడించడమే సీపీఐ(ఎం) లక్ష్యం
- సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని వీరభద్రం

నవతెలంగాణ-చౌటుప్పల్

దేశంలో బీజేపీ ఎనిమిదిన్నర సంవత్సరాల పాలనలో దేశం పెద్ద ప్రమాదకరంగా మారిందని, అంతేకాకుండా దేశాభివృద్ధికి బీజేపీ పెద్ద ఆటంకంగా మారిందని సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని వీరభద్రం విమర్శించారు. సోమవారం యాదాద్రి భువనగిరి జిల్లా చౌటుప్పల్ పట్టణకేంద్రంలోని గట్టు శ్రీరాములు ఫంక్షన్‌హాల్‌లో ఆ పార్టీ జిల్లా విస్తృతస్థాయి సమావేశం ఆ పార్టీ రాష్ట్రకమిటీ సభ్యులు కొండమడుగు నర్సింహా, జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు దోనూరి నర్సిరెడ్డి అధ్యక్షతన నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా తమ్మినేని వీరభద్రం హాజరై మాట్లాడారు. దేశానికి ఇబ్బందిగా ఉన్న బీజేపీని ఓడించడమే సీపీఐ(ఎం) లక్ష్యమన్నారు. బీజేపీ విధానాల వల్ల దేశం తీవ్రంగా నష్టపోతుందన్నారు. మోడి అనుసరిస్తున్న విధానాల వల్ల దేశ ప్రజలు చిన్నాభిన్నమవుతున్నారన్నారు. మతాల మధ్య చిచ్చు పెడుతూ రాజ్యాంగాన్ని ఉల్లంఘిస్తుందన్నారు. ప్రభుత్వరంగ సంస్థలను మొత్తం ప్రయివేట్ పెట్టుబడిదారులు, కార్పొరేట్ శక్తులకు కట్టబెడుతుందని విమర్శించారు. రాష్ట్రాల హక్కులను కేంద్రం కాలరాస్తుందని విమర్శించారు. బీజేపీ విధానాలను ఎండగట్టాల్సిన అవసరం ఉందన్నారు. ప్రజా సమస్యలకంటే మతచిచ్చు పెట్టడమే బీజేపీ లక్ష్యమన్నారు. భాగ్యలక్ష్మీ దేవాలయం పేరుతో విద్వేషాలు పెంచడం, సచివాలయం గుమ్మటాలు నిజాం కాలంనాటి కట్టడాలుగా ఉన్నాయని, మశీదులు తవ్వితే శవాలు వస్తే వారికి, శివలింగాలు వస్తే మాకు అంటూ బీజేపీ నాయకులు రెచ్చగొడుతున్నారన్నారు. లౌకికతత్వం, ప్రజాస్వామ్యం, ఫెడరలిజంపై కేంద్ర ప్రభుత్వం దాడి చేస్తుందని విమర్శించారు. సమసమాజం రావాలని, దోపిడీ పోవాలని, కుల రహిత సమాజం ఉండాలని కమ్యూనిస్టులు కోరుకుంటారని చెప్పారు. హిందుత్వ రాష్ట్రం బీజేపీ, ఆర్‌ఎస్‌ఎస్ లక్ష్యమని, చాతుర్వర్ణ వ్యవస్థను పునరుద్ధరించేందుకు ప్రయత్నిస్తుందని విమర్శించారు. అంబేద్కర్ రాసిన రాజ్యాంగం ఈ దేశానికి పనికిరాదంటూ మనుధర్మం అమలుచేయాలని భావిస్తుందన్నారు. జీఎస్టీ తీసుకొచ్చి పన్నులన్నీ కేంద్రం తీసుకువెళ్తుందన్నారు. బడ్జెట్‌లో వేల కోట్ల రూపాయలు గుజరాత్‌కు ఇస్తుందన్నారు. రెండుసార్లు అధికారంలోకి వచ్చి



బీజేపీ మూడు వ్యవసాయ నల్ల చట్టాలు తెచ్చి, 750 మంది రైతుల ఆత్మహత్యకు కారణమైందన్నారు. బీజేపీ వెనుక ఆర్‌ఎస్‌ఎస్ ఉందని, ఆర్‌ఎస్‌ఎస్ సిద్ధాంతాన్ని బీజేపీ అమలుచేస్తుందని విమర్శించారు. డీజిల్, పెట్రోల్, గ్యాస్, నిత్యావసర వస్తువుల ధరలు పెంచి మోడి పేద ప్రజల నడ్డివిరుస్తున్నాడని విమర్శించారు. మహిళలను మోడి ప్రభుత్వం చిన్న చూపు చూస్తుందన్నారు.

జనచైతన్యయాత్రలను జయప్రదం చేయాలి

సీపీఐ(ఎం) కేంద్రకమిటీ సభ్యులు చెరుపల్లి సీతారాములు

బీజేపీ అవలంభిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలను ప్రజలకు వివరించేందుకు సీపీఐ(ఎం) ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న జనచైతన్య యాత్రలను జయప్రదం చేయాలని సీపీఐ(ఎం) కేంద్రకమిటీ సభ్యులు చెరుపల్లి సీతారాములు అన్నారు. దేశ సంపదను మోడి కార్పొరేట్ శక్తులకు దోచిపెడుతున్నాడని విమర్శించారు. కేంద్ర ప్రభుత్వ బడ్జెట్‌లో ధనిక వర్గాలకు తప్ప పేద, మధ్యతరగతి ప్రజలకు ఒరిగిందేమీ లేదన్నారు. బీజేపీని ఓడించేందుకు కార్యకర్తలు సైనికుల్లా పనిచేయాలని తెలిపారు. అంతకుముందు సీపీఐ(ఎం) జిల్లాకమిటీ సభ్యులు ఎమ్‌డి.పాషా పార్టీ జెండావిష్కరించారు. ఇటీవల మృతిచెందిన సీపీఐ(ఎం), సీపీఐ సభ్యలకు మౌనం పాటించారు. ఈ సమావేశంలో ఆ పార్టీ జిల్లా కార్యదర్శి ఎమ్‌డి.జహంగీర్, రాష్ట్రకమిటీ సభ్యులు బట్టుపల్లి అనురాధ, జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు మంగ నర్సింహులు, మాటూరి బాలరాజు, కల్లూరి మల్లేశం, కోమటిరెడ్డి చంద్రారెడ్డి, దాసరి పాండు, మేక అశోక్‌రెడ్డి, డీవైఎఫ్‌ఐ రాష్ట్ర కార్యదర్శి ఆనగంటి వెంకటేశం, జిల్లాకమిటీ సభ్యులు అవ్వారు రామేశ్వరి, బూర్గు కృష్ణారెడ్డి, గంగదేవి సైదులు, మున్సిపల్‌కార్యదర్శి బండారు నర్సింహా, మున్సిపల్ వైస్‌చైర్మన్ బత్తుల శ్రీశైలం, కౌన్సిలర్లు గోపగోని లక్ష్మణ్, దండ హిమబిందుఅరుణ్‌కుమార్, ఎంపీటీసీలు మర్రి వసంత, చెన్నబోయిన వెంకటేశం, తడక పారిజాతమోహన్, మండలాలకార్యదర్శులు సిర్పంగి స్వామి, దయ్యాల నర్సింహా, మాయ కృష్ణ, బొల్లు యాదగిరి, జల్లెల పెంటయ్య, పగిళ్ల లింగారెడ్డి, బబ్బూరి పోశెట్టి, బొడ్డుపల్లి వెంకటేశ్, గుంటోజు శ్రీనివాస్‌చారి, నాయకులు దోడ యాదిరెడ్డి, మద్దెపురం రాజు, గడ్డం వెంకటేశ్, వనం ఉపేందర్, రాచకొండ రాములమ్మ మండలాల కార్యకర్తలు, ప్రజాసంఘాల నాయకులు, సభ్యులు పాల్గొన్నారు.

పకడ్బందీగా ఇంటర్ పరీక్షల నిర్వహణ..

- జిల్లాలో 33 పరీక్షా కేంద్రాల్లో ఏర్పాట్లు
- హాజరుకానున్న 16,930 మంది విద్యార్థులు.
- హాల్ టికెట్లపై ప్రిన్సిపాల్స్- సంతకం అవసరం లేదు



నవతెలంగాణ-సూర్యాపేట కలెక్టరేట్

ఇంటర్ పరీక్షలకు ప్రభుత్వం ఏర్పాట్లు సిద్ధం చేస్తోంది. పరీక్షా కేంద్రాల్లో విద్యార్థులకు ఎలాంటి అసౌకర్యాలు కలుగకుండా పక్క ప్రణాళికలు చేపడుతుంది. రవాణా సౌకర్యం ఉన్న ప్రాంతాల్లో పరీక్షా కేంద్రాలు ఉండేలా అధికారులు చర్యలు తీసుకుంటున్నారు. హాల్ టికెట్లపై కళాశాల ప్రిన్సిపాల్ సంతకం లేకపోయిన పర్వలేదని ఇంటర్ బోర్డు విద్యార్థులకు తీపికబురు చెప్పడంతో విద్యార్థులు, విద్యార్థుల తల్లిదండ్రులు ఊపిరి పీల్చుకున్నారు. నిమిషం నిబంధన కచ్చితంగా అమలవుతుండటంతో విద్యార్థులు సకాలంలో పరీక్షా కేంద్రాలకు హాజరు కావాలని అధికారులు సూచించారు.

ఈ నెల 15 నుంచి ఏప్రిల్ 4 వరకు ఇంటర్ వార్షిక పరీక్షలు జరుగనున్నాయి. సూర్యాపేట జిల్లాలో 16,930 మంది విద్యార్థులు పరీక్షలకు హాజరుకానున్నారు.ఇందులో ఇంటర్ ఫస్ట్ ఇయర్ విద్యార్థులు 6,727 మంది ఉండగా సెంకడ్ ఇయర్ విద్యార్థులు 7,089 మంది ఉన్నారు. ఇందులో ఒకేషనల్ (గ్రూప్స్)లలో చదువుతున్న విద్యార్థులు 3,114 మంది ఉండగా ఫస్ట్ ఇయర్ విద్యార్థులు 1715 మంది ఉండగా సెకండ్ ఇయర్ 1399 మంది విద్యార్థులు ఉన్నారు. ఇందుకుగాను జిల్లాలో 33 పరీక్షా కేంద్రాలను ఏర్పాటు చేశారు.పరీక్షా కేంద్రాల్లో విద్యార్థులకు ఎలాంటి అసౌకర్యాలు కలుగకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ ఇచ్చిన ఆదేశాల మేరకు ఆయా కేంద్రాల్లో పకడ్బందీగా ఏర్పాట్లు నిర్వహిస్తున్నారు.పరీక్షా కేంద్రాల్లో పరిసర ప్రాంతాల్లో 144 సెక్షన్ అమలు చేయాలని జిల్లా పోలీసులకు ఆదేశాలు జారీ చేశారు.ఇంటర్ పరీక్షల నిర్వహణలో ఎలాంటి అవకతవకలు చోటు చేసుకోకుండా జిల్లా ఎగ్జామినేషన్ కమిటీ, హైపర్ కమిటీ, నలుగురు ప్లైయింగ్ స్కాడ్స్, నలుగురు సిట్టింగ్ స్కాడ్స్ పర్యవేక్షణలో పరీక్షలు నిర్వహించనున్నట్లు పరీక్షా కేంద్రాలకు చేరుకోవాలి. అధికారులు తెలిపారు.

హాల్ టికెట్లపై ప్రిన్సిపాల్స్ సంతకం అవసరం లేదు

గతంలో హాల్టికెట్లపై ఖచ్చితంగా కళాశాల ప్రిన్సి పాల్ సంతకం ఉంటేనే విద్యార్థులను పరీక్షా కేంద్రాలకు అనుమతి ఇచ్చేది. దీంతో పరీక్షల సమయంలో ఆయా కళాశాల యాజమాన్యాలు పెండింగ్ ఫీజులు కోసం విద్యార్థులను వేధించేవి. డబ్బులు చెల్లించే వరకు హాల్ టికెట్లపై సంతకాలు చేసేవారు కాదు. ఫీజులు చెల్లించలేని విద్యార్థులు.పరీక్షలకు హాజరుకాలేని పరిస్థితి ఉండేది.కానీ ప్రస్తుతం హాల్ టికెట్లపై ప్రిన్సిపాల్ సంతకం అవసరం లేదని ఇంటర్బోర్డు నిర్ణయం తీసుకోవడంతో విద్యార్థులకు ఊరట లభించింది. ఇంటర్ బోర్డు ఆన్లైన్లో పెట్టిన హాల్ టికెట్లు డౌన్లోడ్ చేసుకుని పరీక్షా కేంద్రాలకు వెళ్లొచ్చని ఇంటర్ బోర్డు అధికారులు తెలిపారు.

విద్యార్థులు 8:30 గంటల్లో సెంటర్లకు చేరుకోవాలి

జిల్లా ఇంటర్మీడియట్ అధికారి జానపాటి కృష్ణయ్య



విద్యార్థులు సకాలంలో పరీక్షా కేంద్రాలకు చేరుకోవాలి. నిమిషం నిబంధన కచ్చితంగా అమలవుతుంది. హాల్ టికెట్ల ను ఆన్‌లైన్‌లో డౌన్ లోడ్ చేసుకుంటే సరిపోతుంది. ప్రిన్సిపాల్ సంతకం ఉన్నా లేకున్నా అవసరం లేదు. పరీక్షల సమయంలో ఎలాంటి టెన్షన్‌కు గురికాకుండా విద్యార్థులు గంట ముందే పరీక్ష కేంద్రాలకు చేరుకోవాలి.

గ్రామపంచాయతీ కార్మికుల వేతనాలు పెంచాలి

నవ తెలంగాణ -సూర్యాపేట కలెక్టరేట్

గ్రామ పంచాయతీ కార్మికుల వేతనాలు పెంచి, వేతన బకాయిలు వెంటనే చెల్లించాలని సీఐటీయూ జిల్లా ప్రధాన కార్యదర్శి నెమ్మాది వెంకటేశ్వర్లు డిమాండ్‌చేశారు. గ్రామ పంచాయతీ ఎంప్లాయిస్ అండ్ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు సోమవారం జిల్లా కలెక్టరేట్ కార్యాలయానికి ర్యాలీగా వందలాది మంది కార్మికులు వచ్చి ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టరు పాటిల్ హేమంత్ కేశవ్ వాహనాన్ని అడ్డుకున్నారు. స్పందించిన అదనపు కలెక్టర్ కారు దిగి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. సీఐటీయూ నాయకులు ఇచ్చిన వినతి పత్రం తీసుకొని వారం



రోజుల్లో పెండింగ్ వేతనాలు మంజూరు చేయిస్తానని తమ పరిధిలోని స్థానిక సమస్యలు పరిస్కారం చేస్తానని హామీ ఇచ్చారు.ఈ సందర్భంగా సీఐటీయూ జిల్లా ప్రధాన కార్యదర్శి నెమ్మాది వెంకటేశ్వర్లు మాట్లాడుతూ గ్రామ పంచాయతీ కార్మికులకు కనీస వేతనం 26 వేలు ఇవ్వాలని, కేటగిరీ వైజ్ గా వేతనాలు మంజూరు చేయాలని, అర్హులైన కార్మికులను పర్మినెట్ చేయాలని డిమాండ్ చేశారు. జీతాలు 7 నెలల నుండి రాక నిజామాబాద్ జిల్లా గ్రామ పంచాయితి కార్మికుడు బాబు గ్రామ పంచాయితి కార్యలయం లో ఉరివేసుకొని చనిపోయారని ఆయన అవేదన వ్యక్తం చేశారు. వారి కుటుంబానికి 50 లక్షల ఎక్స్‌గ్రేషియా ఇవ్వాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో సీఐటీయూ జిల్లా అధ్యక్షుడు ఎం రాంబాబు, గ్రామ పంచాయితి యూనియన్ రాష్ట్ర ఉపాధ్యక్షడు ఎస్.రాధాకృష్ణ, గ్రామ పంచాయితి యూనియన్ జిల్లా అధ్యక్షుడు ధనియాకుల శ్రీనివాస్, రవి చంద్ర, సురేష్, విజయ్ కుమార్, విజయ్, ముత్తయ్య, సింగిల్ రావు, స్కై లాబ్ బాబు, రన్ మియా, ఎల్లమ్మ, కృష్ణా, నర్సయ్య, రామారావు, లింగయ్య, పద్మతదితరులు పాల్గొన్నారు.

ఇంటర్ పరీక్షలకు కట్టుదిట్టమైన ఏర్పాట్లు చేయాలి



- రాష్ట్ర విద్యాశాఖ మంత్రి సబితా ఇంద్రారెడ్డి

నవతెలంగాణ- భువనగిరి రూరల్ /సూర్యాపేటకలెక్టరేట్/నల్లగొండకలెక్టరేట్

రాష్ట్ర వ్యాప్తంగా మార్చి 15 నుండి ఏప్రిల్ 4 వరకు నిర్వహించే ఇంటర్ పరీక్షలకు కట్టుదిట్టమైన ఏర్పాట్లు చేసి ప్రశాంత వాతావరణంలో పకడ్బందీగా నిర్వహించాలని రాష్ట్ర విద్యా శాఖ మంత్రి సబితా ఇంద్రా రెడ్డి కలెక్టర్ లను, సంబంధిత అధికారులను ఆదేశించారు. సోమవారం నాడు రాష్ట్ర విద్యా శాఖ ప్రిన్సిపాల్ సెక్రెటరీ నవీన్ మిట్టల్, విద్యా శాఖ కార్యదర్శి వాకాటి కరుణ లతో కలిసి ఇంటర్ వార్షిక పరీక్షల నిర్వహణపై జిల్లా కలెక్టర్లు, అధికారులతో ఆమె వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష జరిపారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ లో జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి, జిల్లా స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ దీపక్ తివారి, చౌటుప్పల్ రెవిన్యూ డివిజనల్ అధికారి కెవి ఉపేందర్ రెడ్డి, అసిస్టెంట్ పోలీసు కమిషనర్ వెంకటరెడ్డి, జిల్లా ఇంటర్మీడియట్ నోడల్ అధికారి రమణి, సంబంధిత శాఖల అధికారులు పాల్గొన్నారు.

సూర్యాపేట జిల్లా కలెక్టర్ ఆర్. వెంకట్రావు మాట్లాడుతూ జిల్లాలో 33 పరీక్షా కేంద్రాలు ఏర్పాటు చేయడం జరిగిందని మొత్తం 16,390 మంది విద్యార్థులు పరీక్షలకు హాజరు కానున్నారని తెలిపారు. పరీక్షలకు సమయం తక్కువగా ఉన్నందున హాల్ టికెట్స్ జారీలో విద్యార్థులు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా కళాశాలల యాజమాన్యంతో సంబంధం లేకుండా ఇంటర్ బోర్డ్ నుండి నేరుగా డౌన్లోడ్ చేసుకునేలా ముందస్తు చర్యలు తీసుకున్నట్లు తెలిపారు. అన్ని కేంద్రాల వద్ద ఉదయం 8 నుండి 8.45 వరకు విద్యార్థులు చేరుకునేల ముఖ్యంగా ఆర్టీసీ యాజమాన్యం ఉదయం 7 గంటల నుండి విద్యార్థుల సౌకర్యార్థం ఆయా ప్రాంతాలలో పరీక్షా కేంద్రాలకు చేరుకోనుటకు వీలుగా బస్సులను ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో డి.ఐ. ఈ ఓ కృష్ణయ్య, పోలీసు, ఆర్టీసీ, విద్యుత్, పి.ఆర్. సంబంధిత అనుబంధ శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

నల్లగొండ జిల్లా కలెక్టర్ టీ.వినయ్‌కృష్ణారెడ్డి మాట్లాడుతూ..ఈనెల 15న ప్రారంభం కానున్న ఇంటర్మీడియట్ పబ్లిక్ పరీక్షలను జిల్లాలో సజావుగా నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేసినట్లు తెలిపారు. ఈ నెల 8 న సంబంధిత శాఖల అధికారులతో జిల్లా స్థాయిలో సమన్వయ సమావేశాన్ని నిర్వహించామని, విద్యార్థులు పరీక్షలు రాసేందుకు నల్లగొండ జిల్లాలో 47 పరీక్ష కేంద్రాలు ఏర్పాటు చేయగా, అందులో 22 ప్రయివేట్ కళాశాలల్లో, 12 ప్రభుత్వ కళాశాలల్లో, 3 మోడల్ పాఠశాలల్లో, 10 రెసిడెన్షియల్ పాఠశాలల్లో పరీక్షా కేంద్రాలు ఏర్పాటు చేసినట్లు, అన్ని సెంటర్లలో సీసీ కెమెరాలు, ఇతర ఏర్పాట్లను పూర్తి చేసినట్లు వెల్లడించారు. జిల్లాలో మొదటి సంవత్సరం 14915 మంది,రెండవ సంవత్సరం 15761 మంది విద్యార్థులు పరీక్షలు రాయనున్నారని కలెక్టర్ వెల్లడించారు. ఇప్పటివరకు హాల్ టికెట్లు డౌన్లోడ్ చేసుకొని విద్యార్థులు నేరుగా ఇంటర్మీడియట్ వెబ్సైట్ www.tsbie.cgg.gov.in ద్వారా డౌన్లోడ్ చేసుకునే విధంగా అవగాహన కల్పిస్తామని తెలిపారు. ఇంటర్మీడియట్ పరీక్షలకు సంబంధించి సందేహాల నివృత్తికి జిల్లాలో కంట్రోల్ రూం ఏర్పాటును జిల్లా ఇంటర్మీడియట్ విద్యాధికారి కార్యాలయంలో కంట్రోల్ రూం ఏర్పాటు చేసినట్లు చెప్పారు. జిల్లా కంట్రోల్ రూం నెంబర్ 9100757561, 7670894785 లకు ఫోన్ చేసి పరీక్ష నిర్వహణలో తమ సమస్య, సందేహాలు నివృత్తి చేసుకోవచ్చని తెలిపారు. ఈ వీడియోకాన్ఫరెన్స్‌లో అదనపు కలెక్టర్ భాస్కర్‌రావు, అదనపు ఎస్పీ కేఆర్‌కే.ప్రసాదరావు, ఆర్డీఓ జయ చంద్రా రెడ్డి, జిల్లా ఇంటర్మీడియట్ అధికారి దస్రునాయక్, జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ కొండల్ రావు, విద్యుత్, ఇతర సంబంధిత శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

లింగమ్మ మృతికి శ్రద్ధాంజలి ఘటించిన చెరుపల్లి

నవతెలంగాణ-చిట్యాలటౌన్



చిట్యాల మున్సిపాలిటీ పరిధిలోని ఒకటో వార్డుకు చెందిన సీపీఐ(ఎం) సానుభూతి పరురాలు, చొప్పరి లింగమ్మ (98) మరణం పార్టీకి తీరని లోటని ఆ పార్టీ కేంద్ర కమిటీ సభ్యులు చెరుపెల్లి సీతారాములు, జిల్లా కమిటీ సభ్యులు జిట్ట నగేష్, అవిశెట్టి శంకరయ్య అన్నారు. చిట్యాల మున్సిపాలిటీ పరిధిలోని శివనేనిగూడెం గ్రామంలో సోమవారం లింగమ్మ అనారోగ్యంతో మరణించారు. ఈ సందర్భంగా లింగమ్మ మృతదేహం పై పూలమాలలు వేసి జోహార్లు అర్పించారు. గ్రామంలోనే వయసులో అందరి కంటే పెద్దవారైన లింగమ్మ కడవరకు కమ్యూనిస్టు కార్యకర్తగా ఉన్నారని కొనియాడారు. వ్యవసాయ కూలీ పోరాటాల కాలంలో చురుకుగా పాల్గొని, మహిళా సంఘం ప్రతినిధిగా పని చేశారని తెలిపారు. పార్టీ అభివృద్ధికి కృషి చేసిన లింగమ్మ మృతి పట్ల తీవ్ర సంతాపం, వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ బెల్లి సత్తయ్య, సీపీఐ(ఎం) మండల నాయకులు నారాబోయిన శ్రీనివాసులు, బొబ్బిలి సుధాకర్‌రెడ్డి, మాజీ సర్పంచ్ చొప్పరి సంధ్యారాణి, పార్టీ నాయకులు పాలమాకుల అర్జున్, వివిధ ప్రజా సంఘాల నాయకులు బొబ్బిలి వెంకట్ రెడ్డి, శ్రీనివాసరెడ్డి, వంగూరి శంకరయ్య, చొప్పరి శంకరయ్య తదితరులు పాల్గొన్నారు.

గిరిజన జాతి కోసం జీవితాన్ని త్యాగం చేసిన సంత్ సేవాలాల్

- రాష్ట్ర విద్యుత్ శాఖ మంత్రి గుంతకల్ల జగదీశ్ రెడ్డి



నవతెలంగాణ- నూతనకల్

గిరిజన జాతి కోసం జీవితాన్ని త్యాగం చేసిన మహానుభావుడు సంత్ సేవాలాల్ మహారాజ్ అని రాష్ట్ర విద్యుత్ శాఖ మంత్రి గుంటకండ్ల జగదీశ్ రెడ్డి తుంగతుర్తి శాసనసభ సభ్యులు గాదరి కిషోర్ కుమార్ లు కుమారులు అన్నారు.సోమారం మండల కేంద్రం లోని సాయిరాం ఫంక్షన్ హాల్ లో నిర్వహించిన పాల్గొని మాట్లాడుతూ దేశంలో గిరిజన ,బంజారాలకు గుర్తింపు తెచ్చిన మహానుభావుడు సేవా లాల్ మహారాజ్ అని కొనియాడారు. సేవలాల్ సేవలను గుర్తించిన ప్రభుత్వం దేశం లో కేసీఆర్ నాయకత్వం లోని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం మాత్రమే అని అన్నారు.రాష్ట్ర వ్యాప్తంగా 3500 తాండా లను పంచాయితీ లుగా మార్చిన అభినవ సేవాలాల్ కేసీఆర్ ను కొనియాడరు. తండాలను గ్రామ పంచాయతీలుగా ఏర్పాటుచేసి, గిరిజనులను సర్పంచ్ లుగా, ఎన్నుకొని వారి అభివృద్ధి కోసం కృషి చేస్తున్నామని తెలిపారు. తమ ప్రభుత్వం వచ్చాక 24 గంటల ఉచిత విద్యుత్ సౌకర్యంతో ఎస్సార్ ఎస్పీ జలాలను అందించడం, మిషన్ భగీరథ తాగునీరు, తాండలకు బి. టి. రహదారులు ఏర్పాటు చేసామని తెలిపారు. గత పాలకులు నియోజకవర్గం లో అభివృద్ధి ని పక్కన పెట్టిన రక్తాన్ని పారించిన పార్టీలను ప్రజలు తరిమి కొట్టాలని పిలుపు నిచ్చారు. అంతకుముందు సేవ్ లాల్ కు ప్రత్యేక పూజలు నిర్వహించారు ఈ కార్యక్రమంలో రైతుబంధు సమన్వయ కమిటీ జిల్లా కోఆర్డినేటర్ ఎస్ ఎ రజాక్ ఎంపీపీ భూ రెడ్డి కళావతి సంజీవరెడ్డి జెడ్పిటిసి కందాల దామోదర్ రెడ్డి స్థానిక సర్పంచ్ తీగల కరుణ శ్రీధర్ రెడ్డి ఎంపీటీసీ పన్నాల రమ మల్లారెడ్డి టిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు మున్న మల్లయ్య కార్యదర్శి బత్తుల సాయిల్ గౌడ్, తుంగతుర్తి వ్యవసాయ మార్కెట్ కమిటీ డైరెక్టర్ బిక్కీ బుచ్చయ్య గౌడ్, తిరుమలగిరి వ్యవసాయ మార్కెట్ కమిటీ డైరెక్టర్ ఎస్టీ సెల్ తిరుమలగిరి మండల అధ్యక్షుడు బానోతు యాకోబు నాయక్, అన్ని గ్రామాల సర్పంచులు ఎంపీటీసీలు పిడి కిరణ్ కుమార్ తహసిల్దార్ జమీరుద్దీన్ ఎంపీడీవో ఇందిరా, తుంగతుర్తి తిరుమలగిరి అర్వపల్లి మండల బిఆర్ఎస్ అధ్యక్షులు గ్రామ శాఖల అధ్యక్షులు నాయకులు తదితరులు పాల్గొన్నారు

లిక్కర్ కుంభ కోణం కేసులో కవితను ఎందుకు అరెస్టు చేయడంలేదు

- తెలంగాణా అన్ని రంగాల్లోనూ విఫలం
- మాజీ ఎంపీ పొన్నం ప్రభాకర్



నవతెలంగాణ-సూర్యాపేట

లిక్కర్ కుంభ కోణం కేసులో కవిత ను అరెస్ట్ చేయక పోవడంలో బీజేపీ అంతర్యం ఏమిటో తెలపాలని మాజీ ఎంపీ, రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు పొన్నం ప్రభాకర్ డిమాండ్ చేశారు. సోమవారం స్థానిక కోర్టు కేసులో హాజరైన సందర్భంగా జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడారు. బిజెపి, బిఆర్ ఎస్ మధ్య అవగాహన వుందని విమర్శించారు.అందుకే కేసీఆర్ ప్రభుత్వ అవినీతి పై కేంద్రం చర్యలు చేపట్టడం లేదని ఆయన ఆరోపించారు. ముఖ్యమంత్రి కేసీఆర్ అధికారంలోకి వచ్చిన తర్వాత తెలంగాణ రాష్ట్రం అన్ని రంగాల్లో నూ విఫలమైంద న్నారు.రాహుల్ గాంధీ దేశ వ్యాప్తంగా చేసిన భారత్ జోడో యాత్రకు మద్దతుగా తెలంగాణ రాష్ట్రములోని కాంగ్రెస్ పార్టీ నాయకులు నడవగలిగే శక్తి వున్నవారు ఎవరైనా పాదయాత్ర చేయవచ్చని తెలిపారు. పార్టీని గడపగడపకు తీసుకుని వెళ్లి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల ప్రజా వ్యతిరేక విధానాలపై చైతన్యం చేయాలని కాంగ్రెస్ పార్టీ అధిష్టానం ఆదేశించిందని అందుకు అనుగుణంగా పని చేయాలని కోరారు.ఈ సమావేశంలో పార్టీ సీనియర్ ఉపాధ్యక్షులు, మాజీ మంత్రి రాంరెడ్డి దామోదర్ రెడ్డి, రాష్ట్ర అధికార ప్రతినిధి చకిలం రాజేశ్వరరావు, పట్టణ అధ్యక్షులు అంజాద్ అలీ,కౌన్సిలర్లు భైరు శైలేందర్,కక్కిరెని శ్రీనివాస్, నాయకులు కుమ్మరికుంట్ల వేణుగోపాల్, బాలు గౌడ్,నరేందర్ నాయుడు, మాణిక్యం తదితరులు పాల్గొన్నారు.

మొల్ల గొప్ప ఆదర్శ మహిళ

- ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డి

నవతెలంగాణ -సంస్థాన్ నారాయణపురం



కవయిత్రి మొల్ల గొప్ప ఆదర్శ మహిళను మునుగోడు ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డి అన్నారు. మండల కేంద్రంలో స్థానిక కుమారి సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన మొల్ల రాత్రి విగ్రహాన్ని సోమవారం ఆయన ఆవిష్కరించారు. అనంతరం రాఘవేంద్ర గార్డెన్ లో కుమ్మరి సంఘం అధ్యక్షులు చిలువేరు అంజయ్య అధ్యక్షతన జరిగిన కుమ్మర్ల ఆత్మగౌరవ సభలో ఆయన మాట్లాడారు.16వ శతాబ్దం శ్రీకృష్ణదేవరాయల కాలంలో వాల్మీకి రచించిన సంస్కృత రామాయణాన్ని కవయిత్రి మొల్ల తెలుగులోకి అనువదించి అందించిందన్నారు. అతి తక్కువ సమయంలో రామాయణాన్ని అందించిన మొల్ల గొప్ప తనం గురించి ఆయన పొగిడారు .కుమ్మరులు ఐక్యంగా ఉండి రాజకీయంగా,సామాజికంగా అభివృద్ధి చెందాలన్నారు. ఈ కార్యక్రమంలో కుమ్మరి సంఘం రాష్ట్ర నాయకులు నడికుడి జయంత రావు, ప్రధాన కార్యదర్శి, రాష్ట్ర కమిటీ నాయకులు రాచకొండ కృష్ణయ్య,ఎంపీపీ గుత్తా ఉమా ప్రేమ్చందర్ రెడ్డి,జడ్పీటిసి వీరమల్ల భానుమతి వెంకటేష్, సర్పంచ్ శ్రీ శిఖిలమెట్ల శ్రీహరి, సింగిల్ విండో చైర్మన్ జక్కిడి జంగారెడ్డి, బీఆర్ఎస్ మండల అధ్యక్షులు కత్తుల లక్ష్మయ్య, స్థానిక కుమ్మరి సంఘం గౌరవ అధ్యక్షులు సిలివేరి వీరేశం, చిలువేరు అంజయ్య చిలువేరు సురేష్,తదితరులు పాల్గొన్నారు.

హ్యాకింగ్‌కు పాల్పడిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలి

ఆలేరుటౌన్:తెలంగాణ రాష్ట్ర పబ్లిక్ సర్వీస్ కమిషన్ (టీఎస్పీఎస్సీ) వెబ్సైట్ హ్యాకింగ్‌కు పాల్పడినవారిపై కఠిన చర్యలు తీసుకోవాలని డీవైఎఫ్ఐ పట్టణ కార్యదర్శి భువనగిరి గణేష్ సోమవారం ఒక ప్రకటనలో డిమాండ్ చేశారు. పరీక్షలను పారదర్శకంగా నిర్వహించాలని కోరారు.ఆదివారం నిర్వహించిన టౌన్ ప్లానింగ్, బిల్డింగ్ ఓవర్‌సీర్ (టీపీబీవో) పోస్టులకు, ఈనెల 15, 16 తేదీల్లో జరగాల్సిన, వెటర్నరీ ,అసిస్టెంట్ సర్జన్ (వీఏఎస్) పోస్టులకు పరీక్షలు జరగాల్సి ఉందని తెలిపారు. వెబ్‌సైట్ హ్యాకింగ్ కావడంతో ఆయా పరీక్షలను టీఎస్ పీఎస్సీ వాయిదా వేసిందని పేర్కొన్నారు. హ్యాకింగ్ కావడంపై అనేక అనుమానాలున్నాయని పేర్కొన్నారు. టీఎస్పీఎస్సీ అధికారులకు తెలియకుండా టీపీబీవో, వీఏఎస్ పరీక్షల ప్రశ్నాపత్రాలు లీక్ ఎలా అవుతాయని ప్రశ్నించారు. రాష్ట్ర ప్రభుత్వ సంబంధిత శాఖ వాస్తవాలను బయటపెట్టాలని డిమాండ్ చేశారు.

జాతీయ రహదారిపై బస్సు బోల్తా

- స్వల్ప గాయలతో బయటపడ్డ ప్రయాణికులు

నవతెలంగాణ -సూర్యాపేట రూరల్

65వ జాతీయ రహదారిపై మండలంలోని టేకుమట్ల గ్రామం వద్ద ట్రావెల్స్ బస్సు పల్టీ కొట్టిన సంఘటన జరిగింది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం... 65వ జాతీయ రహదారిపై టేకుమట్ల వద్ద ఎస్ఎస్ఎస్ఎల్‌టి ట్రావెల్‌కు చెందిన బస్సు హైదరాబాదు నుండి విజయవాడ వెళ్తుండగా టేకుమట్ల వద్దకు రాగానే ముందుగా వెళ్తున్న టాటా ఏసీ వాహనాన్ని స్వల్పంగా ఢీ కొట్టి ,కంట్రోల్ చేసే క్రమంలో అదుపుతప్పి రోడ్డు పక్కకు పల్టీ కొట్టింది.బస్సులో ప్రయాణిస్తున్న వారు స్వల్ప గాయాలతో బయటపడ్డారు.స్థానికులు పోలీసులకు సమాచారం ఇవ్వగా ఘటరనా స్థలానికి చేరుకొని, క్షత గాత్రులను చికిత్స నిమిత్తం108 అంబులెన్స్ లో సూర్యాపేట ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. బస్సులో ప్రయాణిస్తున్న, స్వల్ప గాయాలైన పల్లె పోగు సుబ్బారావు ఇచ్చిన దరఖాస్తు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు రూరల్ ఎస్సై సాయిరాం తెలిపారు.

అనుదినం జనస్వరం
నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
నల్లగొండ

మంగళవారం 14 మార్చి 2023



ఈవోను పరామర్శించిన చిరుమర్తి ఫౌండేషన్ చైర్మెన్

నవతెలంగాణ-నార్కట్‌పల్లి



చెరువుగట్టు దేవస్థానం ఈవో సిరికొండ నవీన్ కుమార్ కుమారుడు సిరికొండ అర్జున్ రానా వయస్సు (18 నెలలు) గత మూడు రోజుల క్రితం హుజూర్‌నగర్ నియోజవర్గంలో నేరేడుచర్ల మండలంలోని ముకుందాపూర్‌లో అర్జున్ రానా ఆడుకుంటూ ఇంటి సమీపంలో ఉన్న చిన్న కాలువలో ప్రమాదవశాత్తు పడి మృతి చెందారు. విషయం తెలుసుకొని సోమవారం ముకుందాపూర్‌లోని ఈవో నవీన్ కుమార్‌ను చిరుమర్తి చేయూత ఫౌండేషన్ చైర్మెన్ చిరుమర్తి మనోజ్, జిల్లా బీఆర్ఎస్ నాయకులు మేడి శంకర్, మండల నాయకులు బొడ్డుపల్లి లింగయ్య, దండు శంకర్, బోయపల్లి సాయికుమార్‌తో కలిసి బాధిత కుటుంబ సభ్యులను పరామర్శించారు.

కొనసాగుతున్న నాటిక పోటీలు

నవతెలంగాణ-మిర్యాలగూడ



తెలంగాణ రాష్ట్ర భాషా సాంస్కృతికశాఖ, మిర్యాలగూడ సాంస్కృతిక కళా కేంద్రం సంయుక్త నిర్వహణలో జాతీయస్థాయి పద్య నాటక సాంఘిక నాటిక పోటీలలో భాగంగా సోమవారం 4వ రోజుకు చేరుకున్నాయి. ఈ పోటీలను త్యాగరాజ నాట్య కళాపరిషత్ అధ్యక్షులు పుల్లాభట్ల కృష్ణమూర్తి శర్మ, తెలంగాణ రాష్ట్ర నాటక సమాజాల సమాఖ్య అధ్యక్షులు ఎంఎల్. నరసింహారావు, తెలంగాణ రాష్ట్ర నాటక సమాజాల సమైక్య ప్రధాన కార్యదర్శి గిలకత్తుల పుల్లయ్య, విద్యుత్‌శాఖ సూపర్డెంట్ చిట్యాల సతీష్‌పాల్ జ్యోతిని వెలిగించి నాటికను ప్రారంభించారు. సీతారామాంజనేయ నాట్యమండలి కాకినాడ వారిచే నర్తనశాలలి పద్య నాటకం ప్రదర్శించగా ఆకట్టుకుంది.

నేడు సీపీఐ(ఎం) మండల కార్యాలయం ప్రారంభం

- హాజరుకానున్న తమ్మినేని, చెరుపల్లి, జూలకంటి, నంద్యాల, ముదిరెడ్డి













నవతెలంగాణ-నల్లగొండ

మాడుగులపల్లి మండల కేంద్రంలోని నవోదయ స్కూల్ పక్కన నూతనంగా ఏర్పాటు చేసిన సీపీఐ(ఎం) మండల కార్యాలయాన్ని మంగళవారం ప్రారంభించనున్నారు. ఈ ప్రారంభోత్సవ కార్యక్రమానికి కేంద్ర కమిటీ సభ్యులు, రాష్ట్ర కార్యదర్శి, రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు ముఖ్య అతిథులుగా హాజరుకానున్నారు. మండల కార్యాలయం భవన నిర్మాణ సమయంలో పనులకు సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి ముదిరెడ్డి సుధాకర్‌రెడ్డి శంకుస్థాపన చేశారు. ఈ భవనాన్ని నేడు రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని వీరభద్రం నూతన భవనం ప్రారంభం, కేంద్ర కమిటీ సభ్యులు చెరుపల్లి సీతారాములు అరుణ పతాకావిష్కరణ, రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు జూలకంటి రంగారెడ్డి మీటింగ్ హాల్, నంద్యాల నరసింహారెడ్డి కంప్యూటర్ హాల్ ప్రారంభించనున్నారు. భవన ప్రారంభంనకు జిల్లా కమిటీ ఆధ్వర్యంలో మాడ్గులపల్లి మండల కమిటీ నాయకులు పూర్తి ఏర్పాట్లు చేశారు.

జీపీ కార్మికులకు కనీస వేతనం అమలు చేయాలి

- సమస్యలు పరిష్కరించకపోతే నిరవధిక సమ్మె
- సీఐటీయూ జిల్లా అధ్యక్షులు చినపాక లక్ష్మీనారాయణ

నవతెలంగాణ-నల్లగొండ కలెక్టరేట్



గ్రామ పంచాయతీలలో పనిచేస్తున్న కార్మికులందరికీ పీఆర్సీ సిఫార్సులకు అనుగుణంగా జీవో 60 ప్రకారం వేతనాలు పెంచాలని, కార్మికులకు గుదిబండగా మారిన మల్టీ పర్పస్ విధానాన్ని రద్దు చేయాలని, పెండింగ్ వేతనాలు వెంటనే చెల్లించాలని సీఐటీయూ జిల్లా అధ్యక్షులు చినపాక లక్ష్మీనారాయణ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. తెలంగాణ గ్రామపంచాయతీ ఎంప్లాయిస్ అండ్ వర్కర్స్ యూనియన్ (సీఐటీయూ) రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు నల్లగొండ కలెక్టరేట్ ముందు సోమవారం భారీ ధర్నా చేశారు. ఈ ధర్నాకు ముఖ్యఅతిథిగా హాజరైన ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో గ్రామ పంచాయతీ కార్మికులు పారిశుద్ధ్యం, నర్సరీ, మంచినీటి సరఫరా, వీధి దీపాల నిర్వహణ, పన్నుల వసూలు, ఆఫీస్ నిర్వహణ తదితర కేటగిరీలలో ఎంతో కష్టపడి పనిచేస్తున్నారని వీరి పట్ల మాత్రం ప్రభుత్వం సవతి తల్లి ప్రేమ ప్రదర్శిస్తోందని విమర్శించారు. ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా తీసుకున్న పల్లె ప్రగతి, డంపింగ్ యార్డ్ తదితర కార్యక్రమాల్లో జీపీ కార్మికులు కీలక పాత్ర పోషిస్తున్నారన్నారు. రాష్ట్ర ప్రభుత్వం నియమించిన పీఆర్సీ కమిటీ సిఫారసుల ప్రకారం జీవో నెంబర్ 60 ఇచ్చిందని, దీనికనుగుణంగా కేటగిరీల వారీగా 15,600,19,500, 22,750 వేతనాలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. సర్పంచ్, జెడ్పీటీసీ, ఎంపీటీసీలకు కూడా వేతనాలు పెంచిన ప్రభుత్వం గ్రామపంచాయతీ కార్మికులతో మాత్రం వెట్టిచాకిరి చేయిస్తుందని అన్నారు. మల్టీ పర్పస్ విధానం తీసుకొచ్చి సెలవులు, పని గంటలతో నిమిత్తం లేకుండా బానిసలుగా పని చేయిస్తూ వేతనాలు పెంచకుండా, ఉద్యోగ భద్రత లేకుండా వేధింపులకు గురిచేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. తమ సమస్యల పరిష్కారం కోసం17 రోజులపాటు రాష్ట్రవ్యాప్తంగా పాదయాత్ర నిర్వహించిన ప్రభుత్వానికి కనీసం చలనం లేదని ఇలాగే మొండి వైఖరి ప్రదర్శిస్తే రాష్ట్ర వ్యాప్తంగా నిరవధిక సమ్మె తప్పదని హెచ్చరించారు. ఈ ధర్నా కార్యక్రమంలో యూనియన్ జిల్లా అధ్యక్షులు పోలే సాంబయ్య, జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ పోతేపాక వినోద్‌కుమార్, సీఐటీయూ జిల్లా నాయకులు పోలే సత్యనారాయణ, భీమగాని గణేష్, యూనియన్ జిల్లా నాయకులు పొన్న అంజయ్య, గండమల్ల ఆశీర్వాదం, ఎండీ.జహీర్, ఏర్పుల సైదులు, పగిడిమర్రి సర్వయ్య, రమావత్ రమేష్, ఎర్ర అరుణ, జ్యోతి, ఏ.కోటయ్య, సైదులు, బంగారమ్మ తదితరులు పాల్గొన్నారు.

చలో ఢిల్లీని జయప్రదం చేయండి

- రైతు సంఘం రాష్ట్ర నాయకులు బండా శ్రీశైలం



నవతెలంగాణ-మర్రిగూడ

దేశంలో మోడీ ప్రభుత్వం అనుసరిస్తున్న కార్పొరేట్, మతోన్మాద విధానాలపై ప్రతిఘటించేందుకు ఏప్రిల్ 5న నిర్వహించే చలో ఢిల్లీ కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని రైతు సంఘం రాష్ట్ర నాయకులు బండా శ్రీశైలం పిలుపునిచ్చారు. సోమవారం మర్రిగూడ మండల కేంద్రంలో రైతు సంఘం మండల కమిటీ ఆధ్వర్యంలో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. సంవత్సరానికి రెండు కోట్ల ఉద్యోగాలు ఇస్తామని, రైతుల ఆదాయాన్ని రెట్టింపు చేసి నల్లధనం తెచ్చి ప్రతి కుటుంబం అకౌంట్లో 15 లక్షలు రూపాయలు వేస్తామని, వాగ్దానాలు చేసిన మోడీ ప్రభుత్వం దానికి భిన్నంగా కార్పొరేట్ శక్తులకు తొత్తుగా మారిందని విమర్శించారు. కార్మిక వర్గం పోరాడి సాధించుకున్న 44 కార్మిక చట్టాలను రద్దుచేసి నాలుగు లేబర్ కోడ్స్ తెచ్చి కార్మిక వర్గ హక్కులను కాల రాస్తుందని ఆవేదన వ్యక్తం చేశారు. బీజేపీ ప్రభుత్వ విధి విధానాలకు వ్యతిరేకంగా ఏప్రిల్ 5 న నిర్వహించే చలో ఢిల్లీ కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సీఐటీయూ జిల్లా సహాయ కార్యదర్శి ఏర్పుల యాదయ్య, రైతు సంఘం మండల కార్యదర్శి ఉప్పునూతల వెంకటయ్య, మండల నాయకులు మైళ సత్తయ్య, గడిగోటి వెంకటేష్, పెరుమాండ్ల మంజుల, నందిపాటి సుగుణమ్మ తదితరులు పాల్గొన్నారు.

సమాజ హితమైన పరిశోధనలకు శ్రీకారం చుట్టాలి

- ఉపకులపతి ఆచార్య గోపాల్‌రెడ్డి

నవతెలంగాణ-నార్కట్‌పల్లి



ప్రతి పరిశోధన సమాజ హితాన్ని కాంక్షించేది ఒక విలువను జోడించేదిగా ఉండాలని ఎంజీ యూనివర్సిటీ ఉపకులపతి ఆచార్య గోపాల్‌రెడ్డి పేర్కొన్నారు. మహాత్మా గాంధీ విశ్వవిద్యాలయం, ఐసీఎస్ఆర్ సంయుక్త ఆధ్వర్యంలో సామాజిక శాస్త్రాల పరిశోధన విద్యార్థులకు మూడు పరిశోధన పద్ధతులపై మూడు రోజుల శిక్షణ సోమవారం జరిగిన ముగింపు కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై ప్రసంగించారు. నేడు మనకు అందుబాటులో ఉన్న సాంకేతిక పరిజ్ఞానాన్ని కంప్యూటర్ ఇంటర్నెట్ తదితర మాధ్యమాల ద్వారా సమాచార సేకరణ అత్యంత సులభంగా మారిన దరిమిలా నాణ్యమైన పరిశోధనలకు చక్కని అవకాశం అన్నారు. పరిశోధనల పట్ల మరింత జిజ్ఞాసతో క్రొత్త ఆవిష్కరణలకు శ్రీకారం చుట్టాలి అని అన్నారు. ఈ సందర్భంగా నిర్వాహకులు డాక్టర్ ఆకుల రవి, కన్వీనర్ డాక్టర్ కొప్పుల అంజిరెడ్డి, కో కన్వీనర్‌ల కార్యక్రమ రూపకల్పనకు అమలుకు, అత్యుత్తమమైన వక్తలను ఎంపిక చేసి నందుకుగాను ప్రశంసించారు. ఎంజీయూ ఎగ్జిక్యూటివ్ కౌన్సిల్ మెంబర్ బోయినపల్లి కృష్ణారెడ్డి మాట్లాడుతూ యువ శాస్త్రవేత్తలు ఈ దేశానికి అవసరమన్నారు. అనంతరం పరిశోధకులకు ధ్రువ పత్రాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో కన్వీనర్ డాక్టర్ ఆకుల రవి, కో కన్వీనర్ డాక్టర్ కొప్పుల అంజిరెడ్డి, పరిశోధక విద్యార్థులు పాల్గొన్నారు.

నేడు నవతెలంగాణ పుస్తక ప్రదర్శన ప్రారంభం

నవతెలంగాణ-నల్లగొండ

పట్టణంలోని ఎన్జీ కళాశాల ముందు మంగళవారం నవతెలంగాణ పుస్తక ప్రదర్శన అమ్మకాలు నిర్వహిస్తున్నట్లు నవతెలంగాణ బుక్ హౌసింగ్ ఇన్‌చార్జి రఘువరన్ సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ పుస్తక ప్రదర్శనను నల్లగొండ ఎమ్మెల్యే కంచర్ల భూపాల్ రెడ్డి చేతుల మీదుగా ప్రారంభిస్తున్నట్లు పేర్కొన్నారు. ఈ సందర్భంగా పట్టణంలోని విద్యార్థులు, యువకులు, మేధావులు, రచయితలు ఈ కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. పుస్తక మిత్ర కార్డు తీసుకున్న వారికి 20 నుండి 30 శాతం రాయితీ కల్పిస్తున్నట్లు తెలిపారు.

ప్రజావాణి ఫిర్యాదులను సత్వరమే పరిష్కరించాలి

- జిల్లా కలెక్టర్ టీ.వినయ్ కృష్ణారెడ్డి



నవతెలంగాణ-నల్లగొండ కలెక్టరేట్

ప్రజావాణి కార్యక్రమానికి ప్రాధాన్యతనిస్తూ ఫిర్యాదులను సత్వరమే పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ టీ.వినయ్ కృష్ణారెడ్డి అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమానికి 32 ఫిర్యాదులు వచ్చినట్లు తెలిపారు. జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ఫిర్యాదుదారులు తమ సమస్యలను కలెక్టర్‌తో పాటు అదనపు కలెక్టర్ భాస్కర్‌రావులకు విన్నవిస్తూ అర్జీలు సమర్పించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ అర్జీలను పెండింగ్‌లో పెట్టకుండా ఎప్పటికప్పుడు పరిశీలన జరుపుతూ సమస్యలను పరిష్కరించాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. వివిధ గ్రామాల నుంచి ప్రజల అర్జీలలో భూ సమస్యలు, భూమి సర్వే, పింఛన్లు, డబుల్ బెడ్ రూమ్‌ల కోసం అర్జీలు స్వీకరించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో వివిధ శాఖల జిల్లా అధికారులు పాల్గొన్నారు.

సందేహాల నివృత్తికి కంట్రోల్ రూం ఏర్పాటు

ఈ నెల 15 నుండి నిర్వహించనున్న ఇంటర్మీడియట్ పబ్లిక్ పరీక్షలకు సంబంధించిన సందేహాలు నివృత్తి చేయడానికి జిల్లా స్థాయిలో జిల్లా ఇంటర్మీడియట్ విద్య అధికారి కార్యాలయంలో కంట్రోల్ రూం ఏర్పాటు చేసినట్లు జిల్లా కలెక్టర్ టీ.వినయ్‌కృష్ణారెడ్డి సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. కంట్రోల్ రూం నెంబర్లు 9100757561, 7670894785 లకు ఫోన్ చేసి లేదా జిల్లా ఇంటర్మీడియట్ విద్య అధికారి డీఐఈఓ ఫోన్ నంబర్ 9848309004 కు ఫోన్ చేసి పరీక్ష నిర్వహణలో తమ సమస్య, సందేహాలు నివృత్తి చేసుకోవచ్చని పేర్కొన్నారు. హాల్ టికెట్‌లు అందని వారు వెబ్ సైట్ నుంచి డౌన్‌లోడ్ చేసుకోవచ్చని, ఇంటర్మీడియట్ పరీక్షలకు హాజరు అవుతున్న హాల్ టికెట్‌లు అందని విద్యార్థులు సోమవారం నుండి తమ హాల్ టికెట్‌లను www.tsbie.cgg.gov.in వెబ్ సైట్ నుండి నేరుగా డౌన్‌లోడ్ చేసుకొని పరీక్షకు హాజరు కావచ్చని తెలిపారు.

నెంబర్ ప్లేట్ లేని వాహనాలు సీజ్

నవతెలంగాణ-మిర్యాలగూడ



మిర్యాలగూడ డీఎస్పీ ఆదేశాల ప్రకారం మిర్యాలగూడ రెండోవ పట్టణ పోలీస్ స్టేషన్ పరిధిలో సోమవారం నిర్వహించిన స్పెషల్ డ్రైవ్‌లో భాగంగా నెంబర్ ప్లేట్ లేకుండా నడుపుతున్న మోటార్ వెహికల్‌లను పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. నెంబర్ ప్లేట్స్ బిగించిన తర్వాత జరిమానాలు విధించి వాహనాలను పంపించారు. అనంతరం నెంబర్ ప్లేట్ లేకుండా వాహనాలు నడుపుతున్న వాహనదారులకు కౌన్సిలింగ్ నిర్వహించారు. పట్టణ వాహనదారులందరు ట్రాఫిక్ నిబంధనలు విధిగా పాటించాలని, అన్ని రకాల డాక్యుమెంట్లు వెంట ఉంచుకోవాలని సూచించారు. లేని పక్షంలో వారిపైన తగిన చర్యలు తీసుకుంటామని టూటౌన్ ఎస్ఐ సైదిరెడ్డి హెచ్చరించారు.

15న కల్లుగీత కార్మికుల సంఘం పాదయాత్ర



- జిల్లా ప్రధాన కార్యదర్శి చౌగాని సీతారాములు

నవతెలంగాణ-దామరచర్ల

కల్లుగీత కార్మికుల సమస్యలు పరిష్కరించాలని కోరుతూ ప్రభుత్వం ఇచ్చిన హామీలను అమలు చేయాలని డిమాండ్ చేస్తూ ఈనెల 15 నుంచి మిర్యాలగూడ నియోజకవర్గ వ్యాప్తంగా పాదయాత్ర చేపట్టనున్నట్లు కల్లుగీత కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి చౌగాని సీతారాములు తెలిపారు. సోమవారం పాదయాత్రను విజయవంతం చేయాలని కోరుతూ తాళ్ల వీరప్పగూడెంలో కల్లుగీత కార్మికులతో కలిసి ప్రచారం నిర్వహిస్తూ మొలక పట్నంలో జరిగే ప్రారంభ సభకు నియోజకవర్గ వ్యాప్తంగా అన్ని గ్రామాల నుంచి కల్లు గీత కార్మికుల అధిక సంఖ్యలో హాజరై సభను జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. ప్రారంభ సభకు ముఖ్య అతిథులుగా రాష్ట్ర అధ్యక్ష, కార్యదర్శులు మేకపోతుల వెంకటరమణ, బెల్లంకొండ వెంకటేశ్వర్లు హాజరైతునట్లు తెలిపారు. వారితోపాటు రాష్ట్ర ప్రజాసంఘాల నాయకులు, వృత్తి సంఘాల నాయకులు హాజరవుతున్నారని చెప్పారు. వారి వెంట కల్లుగీత కార్మిక సంఘం దామరచర్ల మండల కార్యదర్శి బెల్లంకొండ దుర్గయ్య, జిల్లా సోషల్ మీడియా కన్వీనర్ భూపతి శ్రీనివాస్, సుద్ద బోయిన తిరుపతయ్య ,అనంతుల పద్మ, రాములమ్మ తదితరులు పాల్గొన్నారు.

'బీజేపీ, బీఆర్ఎస్‌లకు మహిళలపై గౌరవం లేదు'

నవతెలంగాణ-మిర్యాలగూడ

బీజేపీ, బీఆర్ఎస్ పార్టీ నాయకులకు మహిళలు అంటే గౌరవం లేదని కాంగ్రెస్ పీసీసీ సభ్యులు చిరుమర్రి కృష్ణయ్య అన్నారు. సోమవారం స్థానిక రాజీ భవన్‌లో జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడారు. బీఆర్ఎస్, బీజేపీ నాయకులు మహిళలపై అనుచిత వ్యాఖ్యలు చేస్తున్నారని విమర్శించారు. పోటీలు పడి మరి మహిళలను కించపరచడం సరైనదికాదన్నారు. సమాజంలో సగం బాగా ఉన్న మహిళల పట్ల పార్టీలు అవమానకరంగా మాట్లాడడం సిగ్గుచేటని విమర్శించారు. మహిళలు అంటే గౌరవం లేని అలాంటి పార్టీలకు రానున్న ఎన్నికల్లో ఓడించి బుద్ధి చెప్పాలని పిలుపునిచ్చారు. అధికారంలో ఉన్న నాయకులే మహిళ పట్ల అవమానకరంగా మాట్లాడడం వారి నైతికతకు నిదర్శనమని, నాయకుల మాటలు ఉపసంహరించుకోని మహిళలకు క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ కిసాన్ సెల్ జిల్లా అధ్యక్షులు ముదిరెడ్డి నర్సిరెడ్డి, పగిడి రామలింగ యాదవ్, మేడ సురేందర్‌రెడ్డి, తమ్ముడబోయిన అర్జున్, వర్కింగ్ ప్రెసిడెంట్ ఎంఏ. సలీం, మెరుగు శ్రీనివాస్, చాంద్ పాషా తదితరులు పాల్గొన్నారు.

ప్రజల ఆరోగ్యం కోసమే వైద్య శిబిరం

నవతెలంగాణ-నకిరేకల్



ప్రజల ఆరోగ్యం కోసమే ఉచిత మెగా వైద్య శిబిరం నిర్వహిస్తున్నట్లు రిషారియా ఫౌండేషన్ మేనేజింగ్ డైరెక్టర్, బీఎస్పీ నియోజకవర్గ ఇన్‌చార్జి ప్రియదర్శిని మేడి తెలిపారు. సోమవారం మండలంలోని ఓగోడు గ్రామంలో ఉచిత మెగా వైద్య శిబిరం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ గ్రామంలో నిర్వహించిన ఉచిత వైద్య శిబిరానికి మంచి స్పందన వచ్చినట్లు తెలిపారు. గ్రామంలోని ప్రతి ఒక్కరికి బీపీ, షుగర్, ఈసీజీ, గుండె సబంధిత పరీక్షలు, లెన్స్ అన్ని రకాల వైద్య సేవలు ఉచితంగా అందజేశామని చెప్పారు. ఈ కార్యక్రమంలో డాక్టర్లు స్నేహలత, గంగరాజు, ఫౌండేషన్ మెంబెర్స్ ముత్యాల రమేష్, కొప్పూరి రంజిత్, గద్దపాటి రమేష్, మేడి కృష్ణ, స్టాలిన్, చింతపల్లి శ్రవణ్ పాల్గొన్నారు.

గురుకుల విద్యార్థులకు బంగారు పతకాలు

నవతెలంగాణ-డిండి



కర్ణాటక రాష్ట్రంలోని ఉడిపిలోని ఎంజీ స్టేడియంలో జరిగిన 18వ నేషనల్ యూత్ అథ్లెటిక్స్ ఛాంపియన్ షిప్‌లో డిండి మండల కేంద్రంలోని తెలంగాణ రాష్ట్ర సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాల విద్యార్థినిలు మూడు బంగారు పతకాలను సాధించారని కోచ్ పరశురాం సోమవారం తెలిపారు. అవుట అఖిల 1500 మీటర్ల పరుగు పందెంలో బంగారు పతకం, సీహెచ్. కీర్తన 2000 మీటర్ల స్టీఫల్ చేసులో బంగారు పతకం, మిడ్లే రిలే పరుగు పందెంలో ఎం. శృతి, కే. సింధు, సి హెచ్. శైలజ బృందం బంగారు పథకాన్ని సాధించారని ఆయన తెలిపారు. తమ పాఠశాల విద్యార్థినిలు బంగారు పథకాలు సాధించడం పట్ల గురుకుల పాఠశాల ప్రిన్సిపాల్ పద్మ, వైస్ ప్రిన్సిపాల్ నాగలక్ష్మి, వ్యాయామ ఉపాధ్యాయురాలు జ్యోతి, ఉపాధ్యాయ బృందం, వివిధ పార్టీల నాయకులు, ప్రజలు, విద్యార్థినిలు హర్షం వ్యక్తం చేశారు.

విద్యార్థులు సన్మార్గంలో ఎదగాలి

నవతెలంగాణ-నార్కట్‌పల్లి

మంచి అవకాశాలని పరిస్థితులకు అనుగుణంగా సద్వినియోగం చేసుకొని విద్యార్థులు సన్మార్గంలో ఎదగాలని స్ఫూర్తి జూనియర్ ప్రిన్సిపాల్ సాగి శైలేంద్ర కుమార్ పేర్కొన్నారు. సోమవారం ఆ కళాశాలలో ఇంటర్ ప్రథమ సంవత్సరం విద్యార్థులు, ఇంటర్ ద్వితీయ సంవత్సరపు విద్యార్థులకు వీడ్కోలు సమావేశం నిర్వహించారు. ఈ వేడుకని ఉద్దేశించి ఆయన మాట్లాడుతూ విద్యార్థులు ఉన్నత స్థాయికి సన్మార్గంలో ఎదగాలి అంటే వాటినుండి విజయాలని పొందాలని, అనంతరం ఉన్నత శిఖరాలకు చేరుకోవచ్చని అభిప్రాయపడ్డారు. విద్యార్థులు నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు అందరిని అలరించారు. ఈ కార్యక్రమంలో కళాశాల వ్యవహార కర్త ముద్దం నరసింహగౌడ్ కళాశాల డైరెక్టర్లు దూదిమెట్ల సత్తయ్య, వంగాల శ్రీనివాసరెడ్డి, ముద్రబోయిన మల్లేష్, కావటి సత్తయ్య తరాల శ్రీశైలం, అధ్యాపకులు బ్రహ్మాచారి, అలివేలు, సైదులు, శశిధర్, ప్రకాష్, శబరినాథ్, విద్యార్థులు పాల్గొన్నారు.

చేపల వేటకు వెళ్లి మత్స్యకారుడు మృతి

నవతెలంగాణ-నల్లగొండ



చేపల వేటకు వెళ్లి మత్స్యకారుడు చెరువులో పడి మృతి చెందిన సంఘటన సోమవారం కనగల్ మండలంలోని జీ.ఎడవెల్లి గ్రామంలో జరిగింది. స్థానికులు, పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం..జీ.ఎడవెల్లి గ్రామానికి చెందిన గంట శ్రీను(40) జీవనోపాధి కోసం ఊర దక్షిణ చెరువులో రోజువారీగా చేపలు పట్టేందుకు చెరువులోకి వెళ్ళాడు. చెరువులో వలలు వేసే క్రమంలో ప్రమాదవశాత్తు కాలికి వల తగిలి నీటిలో మునిగిపోయాడు. చాలాసేపటి దాకా చెరువులో నుంచి శ్రీను బయటికి రాకపోవడంతో తోటి జాలరులు గమనించి తెప్పల సాయంతో చెరువులో గాలించగా అప్పటికే నీటిలో మునిగి శ్రీను మృతి చెందాడు. జాలర్లు వెంటనే మృతదేహాన్ని చెరువులో నుంచి బయటకు తీసుకొచ్చారు. మృతునికి భార్య ముగ్గురు కుమార్తెలు ఉన్నారు. మత్స్యకారుడి కుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకోవాలని గ్రామస్తులు కోరారు. మృతుని భార్య ఫిర్యాదు మేరకు కనగల్ పోలీసులు కేసు నమోదు చేశారు.

జంతు సంపదతో ఆదాయాన్ని సమకూర్చుకోవాలి

- ప్రభుత్వ పథకాలు సద్వినియోగంచుకోవాలి
- పెరటి కోళ్ల పంపిణీలో ఎమ్మెల్యే కంచర్ల

నవతెలంగాణ-నల్లగొండ



రైతులు కేవలం పంటలసాగు ద్వారానే కాకుండా పశు, జంతు సంపదను పెంచుకొని ఆదాయాన్ని సమకూర్చుకోవాలని నల్లగొండ శాసనసభ్యులు కంచర్ల భూపాల్‌రెడ్డి అన్నారు. సోమవారం జిల్లా కేంద్రంలో నర్సింగ్ బట్ల గ్రామస్తులకు ఎస్సీ సబ్ ప్లాన్ నుండి 50 దళిత కుటుంబాలకు ఒక్కొక్క యూనిట్‌కు 21 చొప్పున ఉచిత పెరటి కోళ్లను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ రైతులు కేవలం పంటల సాగే వ్యవసాయం అనుకోవద్దని, జంతువులను పెంచుకోవడం కూడా వ్యవసాయంలో భాగమేనని సూచించారు. పెరటి కోళ్లను పెంచుకోవడం చాలా సులభమని, దీని ద్వారా మాంసం, గుడ్ల ద్వారా ఆదాయం సమకూర్చుకోవచ్చు అన్నారు. ఈ కార్యక్రమంలో పశుసంవర్ధకశాఖ జేడీ అంబటి యాదగిరి, మండల పరిషత్ అభివృద్ధి అధికారి శ్రీనివాసరెడ్డి, వెటర్నరీ డాక్టర్ సందీప్‌రెడ్డి, బీఆర్ఎస్ పార్టీ నల్లగొండ మండల అధ్యక్షులు దేప వెంకట్‌రెడ్డి, సర్పంచ్ చామకూరి తేజస్విని తిరుమలేష్, పీఏసీఎస్ వైస్ చైర్మెన్ తవిటి కృష్ణ, మండల పార్టీ ప్రధాన కార్యదర్శి బడుపుల శంకర్, ఉపసర్పంచ్ చింతకింది రాణమ్మ సైదులు, పీఏసీఎస్ డైరెక్టర్ దోటి అంజయ్య, మండల సోషల్ మీడియా అధ్యక్షులు భీమనపల్లి నాగేష్, మండల నాయకులు.. పంతంగి శీను, బొల్లెపల్లి శంకర్‌గౌడ్, రాసమల్ల అశోక్ కుమార్, పుట్ట చంద్రయ్య, ఎన్నమళ్ళ రాములు తదితరులు పాల్గొన్నారు.

భీమిరెడ్డి నరసింహారెడ్డి శత జయంతి ముగింపు సభను జయప్రదం చేయండి

- ఎంసీపీఐ(యూ) కేంద్ర కమిటీ సభ్యుడు వస్కుల మట్టయ్య

నవతెలంగాణ-మిర్యాలగూడ



ఈనెల 15న మిర్యాలగూడలో నిర్వహించే భీమిరెడ్డి నరసింహారెడ్డి శతజయంతి ముగింపు సభను జయప్రదం చేయాలని ఎంసీపీఐ(యూ) కేంద్ర కమిటీ సభ్యులు వస్కుల మట్టయ్య పిలుపునిచ్చారు. సోమవారం ఆ పార్టీ జిల్లా కమిటీ సమావేశం మాతంగి విశాలాంధ్ర అధ్యక్షతన మండలంలోని యాద్గర్‌పల్లిలో నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట యోధుడు మాజీ శాసనసభ, పార్లమెంటు సభ్యులు ఎంసీపీఐయూ పొలిట్ బ్యూరో సభ్యులు భీమిరెడ్డి నరసింహారెడ్డి చేసిన సేవలను కొనియాడారు. మార్చి 15న మిర్యాలగూడ పట్టణంలో భీమిరెడ్డి శత జయంతి ముగింపు సభకు ఎంసీపీఐ(యూ) జాతీయ ప్రధాన కార్యదర్శి మద్దికాయల అశోక్ ఓంకార్, తెలంగాణ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గాదగోని రవితో పాటు రాష్ట్ర నాయకత్వం వామపక్ష పార్టీల నాయకులు హాజరవుతున్నారని తెలిపారు. ఈ సమావేశంలో రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు వరికుప్పల వెంకన్న, జిల్లా కార్యదర్శి వస్కుల సైదమ్మ, జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు గోపి, జ్యోతి, మోహన్‌నాయక్, కాశి, చంద్రకళ, వెంకన్న, వీరయ్య, ఆశీర్వాదం, గురవయ్య లింగమ్మ పాల్గొన్నారు.

మార్కెట్ యార్డుల్లోనూ 'అన్నపూర్ణ'

- అన్నదాతలకు రూ.5 కే భోజనం
- జిల్లాలో 10 మార్కెట్ యార్డులు

నవతెలంగాణ-నల్లగొండ



తెలంగాణ ప్రభుత్వం రైతుల ఆకలి తీర్చే మరో ఆలోచనను కార్యరూపంలోకి తీసుకొస్తోంది. రాష్ట్రంలో అన్నపూర్ణ పథకం ద్వారా ప్రభుత్వ ఆస్పత్రుల్లో సహాయకుల కోసం రూ. 5కే భోజనం అందిస్తున్న విషయం తెలిసిందే. ఈ భోజన సౌకర్యాన్ని వ్యవసాయ మార్కెట్ యార్డుల్లో రైతులకు కూడా అందించాలని ప్రభుత్వం భావిస్తోంది. దీనికి సంబంధించిన విధి విధానాలను త్వరలోనే ఖరారు చేయనుంది. జిల్లాలో10 మార్కెట్ యార్డులు ఉన్నాయి. వీటన్నింటికీ కలిపి సీజన్ సమయంలో రోజూ దాదాపు 3 నుంచి 5 వేల మంది వస్తుంటారు. ధాన్యం, ఇతర పంట ఉత్పత్తులను తీసుకొచ్చే రైతులు రోజంతా యార్డులోనే ఉంటారు. ఒక్కోసారి రాత్రిపూట కూడా అక్కడే ఉండాల్సి వస్తోంది. మార్కెట్ యార్డుల్లో భోజన వసతి లేకపోవడంతో రైతులు సమీపంలోని క్యాంటీన్లు, హోటళ్లకు వెళ్లి భోజనం చేస్తుంటారు. పలు మార్కెట్ యార్డుల్లో మంచినీటి వసతి కూడా లేకపోవడం శోచనీయం. ఈ నేపథ్యంలోనే రైతులకు రాయితీపై భోజన సౌకర్యం కల్పించాలని రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించింది. ప్రస్తుతం రాష్ట్ర వ్యాప్తంగా అన్నపూర్ణ పథకం ద్వారా నగరాలు, పట్టణాల్లోని ఆస్పత్రుల్లో సహాయకుల కోసం రూ. 5కి భోజనం అందిస్తున్నారు. ఒక్కో భోజనానికి ప్రభుత్వం రూ. 21 రాయితీ చెల్లిస్తోంది. ఆస్పత్రుల్లో అనేక మంది పేద రోగుల బంధువుల ఆకలి తీరుస్తున్న ఈ పథకం ఇప్పుడు మార్కెట్ యార్డుల్లోని అన్నదాతలకు కూడా వర్తింపజేయాలని ప్రభుత్వం భావిస్తోంది. ఇక త్వరలోనే రాష్ట్రంలోని మార్కెట్ యార్డుల్లో కూడా రూ. 5 కే భోజనం పథకం ప్రారంభం కానుంది.

మార్కెట్ యార్డులో భోజనం ఏర్పాటు సంతోషకరం

ముదిరెడ్డి సుధాకర్‌రెడ్డి (తెలంగాణ రైతు సంఘం రాష్ట్ర నాయకులు)



జిల్లాలోని వ్యవసాయ మార్కెట్ యార్డుల్లో అన్నపూర్ణ క్యాంటీన్‌తో రైతులకు ఐదు రూపాయలకే ప్రభుత్వం భోజనాలు ఏర్పాటు చేయడం ఎంతో సంతోషకరం. ప్రభుత్వం ధాన్యం కొనుగోలు విషయంలో రైతులు రోజుల తరబడిపడి కాపులు కాయవలసి వస్తుంది. దీంతో రైతులు కల్లాల వద్దే నిద్రిస్తూ హోటల్లోనే భోజనం చేసేవారు. ధాన్యం కొనుగోలు అయ్యేవరకు ప్రతి రైతు హోటల్లో భోజనం కోసం రూ.3,000 ఖర్చు చేసేవారు. మార్కెట్లో అన్నపూర్ణ క్యాంటీన్ ఏర్పాటుతో రైతుల ఆకలి తీరనుంది.



అనుదినం జనస్వరం
నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
సూర్యాపేట
3
మంగళవారం 14 మార్చి 2023

కంటి వెలుగు కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలి

సూర్యాపేట రూరల్: రాష్ట్రప్రభుత్వం చేపట్టిన రెండో విడతకంటివెలుగు కార్యక్రమాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని ఎంపీపీ,బీరవోలు రవీందర్ రెడ్డి, వైస్ ఎంపీపీ రామసాని శ్రీనివాస్ నాయుడుఅన్నారు. సోమవారం మండల పరిధిలోని రత్నపురం గ్రామంలో కంటి వెలుగు కార్యక్రమాన్ని వారు ప్రారంభించి మాట్లాడుతూ. ముఖ్యమంత్రి కేసీఆర్ ప్రతి ఒక్కరికి ప్రతి గ్రామంలో ఉచిత వైద్యం అందించాలనే సంకల్పంతో కంటి వెలుగు కార్యక్రమాన్ని ప్రారంభించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ మెట్టు వినోద్, వైద్యాధికారి డాక్టర్ స్రవంతి, క్యాంపు మెడికల్ అధికారి డాక్టర్ విజయ, సూపర్వైజర్లు ఫయాజ్, రాజకుమార్ కార్యదర్శి,ఏఎన్ఎంలు, ఆశ వర్కర్లు ,అంగన్వాడి టీచర్లు, తదితరులు పాల్గొన్నారు.

బీఎన్‌రెడ్డి శతజయంతి ఉత్సవాల కరపత్రం విడుదల

తిరుమలగిరి: సాయిధ తెలంగాణ పోరాట వీరుడు తెలంగాణ మరో స్టాలిన్ భీమ్ రెడ్డి నరసింహారెడ్డి శతజయంతి ఉత్సవాల పూర్తి చేసుకుంటున్న సందర్భంగా ఈ నెలన ఆత్మకూరు మండలం ఏపూరి చౌరస్తా, దాచారం గ్రామంలో విగ్రహాన్ని ఆవిష్కరిస్తున్న సందర్భంగాకరపత్రాలను సోమవారం మండలకేంద్రంలోని పూలే, అంబేద్కర్ చౌరస్తాలో విడుదల చేశారు. ఈ కార్యక్రమంలో సామాజిక తెలంగాణ మహాసభ రాష్ట్ర కన్వీనర్ కొత్తగట్టు మల్లయ్య, బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు తన్నీరు రాంప్రభు, ఎమ్మార్పీఎస్ రాష్ట్ర నాయకులు కందుకూరి సోమయ్య, భావన నిర్మాణ సంఘం కార్మిక నాయకులు మన కడెం మల్లయ్య, ప్రజా కళాకారుడు పేరాల యాదగిరి, తదితరులు పాల్గొన్నారు.

అర్జీదారుల సమస్యలపై స్పందించాలి



- పారిశుధ్య పనులకు ప్రాధాన్యత ఇవ్వాలి
- అదనపు కలెక్టర్ పాటిల్ హేమంత కేశవ్

నవతెలంగాణ -సూర్యాపేట కలెక్టరేట్

అర్జీదారుల దరఖాస్తులపై వెంటనే స్పందించాలని అదనపు కలెక్టర్ పాటిల్ హేమంత కేశవ్ అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో ప్రజావాణి కార్యక్రమంలో ఆదనవు కలెక్టర్ ఎస్. మోహన్ రావు తో కలసి పాల్గొని అర్జీదారుల నుండి దరఖాస్తులు స్వీకరించారు. ధరణి ఫోల్డర్ ద్వారా సరైన రీతిలో అర్జీదారులు చేసుకున్న దరఖాస్తులు త్వరగా పరిష్కరించ బడతాయని అన్నారు. అలాగే గ్రామీణ ప్రాంతాలలో పారిశుధ్య పనులకు ఎక్కువ ప్రాధాన్యత ఇవ్వాలని ,వేసవి దృష్ట్యా నాటిన మొక్కల సంరక్షణకు ప్రత్యేక చర్యలు చేపట్టాలని సూచించారు.ప్రజావాణిలో భూ సమస్యల దరఖాస్తులు 58, వైద్య శాఖ 8, హౌసింగ్ 8, విద్యుత్ శాఖ 5, డీఆర్‌డీఏ 13, ఇతర శాఖల దరఖాస్తులు 2 అందాయని అట్టి దరఖాస్తులను పరిశీలించి తదుపరి చర్యలు చేపట్టాలని అదనపు కలెక్టర్ ఆదేశించారు.ఈ సమావేశంలో సీపీఓ వెంకటేశ్వర్లు, జిల్లా సంక్షేమ అధికారులు జ్యోతి పద్మ, అనసూర్య,శిరీష, శంకర్, డీఈఓ అశోక్, డీఏఓ రామారావు నాయక్, డీహెచ్ఓ శ్రీధర్ గౌడ్, ఏ. ఓ శ్రీదేవి, వివిధ శాఖల అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

పెద్ద దిక్కును కోల్పోయిన కుటుంబ సభ్యుల కోసం సొంత నిధులతో ఇంటి నిర్మాణం

- అండగా నిలిచిన మంత్రి గుంటకండ్ల జగదీశ్‌రెడ్డి

నవతెలంగాణ -సూర్యపేట రూరల్

ప్రత్యర్థుల దాడిలో ప్రాణాలు కోల్పోయిన బీఆర్ఎస్ నేత కుటుంబానికి రాష్ట్ర విద్యుత్ శాఖ మంత్రి గుంటకండ్ల జగదీష్ రెడ్డి అండగా నిలిచారు. కుటుంభ పెద్ద ను కోల్పోయి, అనాథ లా మారిన కుటుంభానికి, నేను ఉన్నా అంటూ మనోధైర్యాన్ని ఆ కుటుంబానికి అందించాడు. నేడు సూర్యాపేట లోని జానయ్య నగర్ కాలనీ లో కుటుంభ సభ్యుల కోసం ఇంటి నిర్మాణానికి గాను మంత్రి జగదీష్ రెడ్డి శంకుస్థాపన చేశారు. సూర్యాపేట మండలంలోని యర్కారం గ్రామానికి చెందిన మాజీ సర్పంచ్ వంటెద్దు వెంకన్న రాజకీయ వివాదాల నేపథ్యంలో హత్య కు గురయ్యారు.ఈ నేపద్యం లో వెంకన్న కుటుంబానికి అండగా ఉంటానని, హామీ ఇచ్చిన మంత్రి వెంకన్న కూతుర్ల ను చదివిస్తున్నారు.వారికి స్థిర నివాసం ఏర్పాటు చేయాలనే ఉద్దేశంతో, నేడు గాంధీ నగర్ పరిదిలోని జానయ్య నగర్ కాలనీ లో ఇంటి ని నిర్మాణం కోసం శంకుస్థాపన చేశారు.ఇంటి నిర్మాణం కు అయ్యే ఖర్చులు మొత్తం తానే భరిస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో డీసీఎంఎస్ చైర్మన్ వట్టే జానయ్య



యాదవ్ ,జిల్లా పరిషత్ వైస్ చైర్మన్ గోపగాని వెంకట్ నారాయణ గౌడ్, ఎల్కారం సర్పంచ్ చింతలపాటి మౌనిక మధు, బీఆర్ఎస్ నేతలు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

గిరిజన బంధు పథకం ఎప్పుడు ఇస్తారో చెప్పాలి



- టీపీసీసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పటేల్ రమేష్ రెడ్డి

నవతెలంగాణ- చివ్వేంల

మునుగోడు ఉపఎన్నికల సందర్భంగా ప్రకటించిన గిరిజన బంధు పథకం ఎప్పుడు యిస్తారోతెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రకటన చేయాలని టీపీసీసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పటేల్ రమేష్ రెడ్డి డిమాండ్ చేశారు. సూర్యాపేట నియోజకవర్గంలో సమస్యల పరిష్కారం కోసం హాత్ సే హాత్ జోడో అభియాన్ స్ఫూర్తితో చేపట్టిన మహా పాదయాత్ర 25 వ రోజు చివ్వేంల మండల కేంద్రం నుంచి సూర్య నాయక్ తండాకు ప్రవేశించింది... పాదయాత్రలో భాగంగా ఆయన గడపగడపకు తిరుగుతూ ప్రజల సమస్యలు అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. గ్రామీణ వాతావరణంలో పేద ప్రజల కష్ట నష్టాలు చూస్తూ పెరిగిన వాడిని ప్రతి పేదవాడి కష్టసుఖాలలో పాలుపంచుకుంటానని తెలిపారు.

గిరిజనుల పట్ల కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు నిర్లక్ష్య ధోరణితో వ్యవహరిస్తున్నాయని తెలంగాణ రాష్ట్రం ఏర్పడ్డాక పెరిగిన గిరిజన జనాభా లెక్కల ప్రకారం, గిరిజనులకు రిజర్వేషన్లు పెంచాల్సిన ప్రభుత్వం తన వాగ్దానాన్ని నిలబెట్టుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు నామా ప్రవీణ్, గోపాల్ రెడ్డి, యాట ఉపేందర్, మండల నాయకులు రవినాయక్,భాస్కర్ నాయక్,నర్సిరెడ్డి,కొండా వెంకన్న,శివ నాయక్, మోహన్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

తొలి మహిళ కవయిత్రి మొల్ల స్ఫూర్తిని భావితరాలకు అందించాలి



నవతెలంగాణ-సూర్యాపేట

చదువు కొద్దిమందికి పరిమితమైన రోజుల్లో ఎంతో వివక్షతను ఎదుర్కొని సంస్కృతంలో ఉన్న రామాయణాన్ని అందరికీ అర్థమయ్యేలా ఐదు రోజుల్లో తెలుగులోకి అనువదించిన తొలి మహిళ కవయిత్రి కుమ్మర మొల్ల స్ఫూర్తిని భావితరాలకు అందించాలనిబీఆర్ఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వై వెంకటేశ్వర్లు అన్నారు. కుమ్మర శాలివాహన సంఘం ఆధ్వర్యంలో తొలి మహిళ కవయిత్రి మొల్ల జయంతి సందర్భంగా సోమవారం స్థానిక కుమ్మర శాలివాహన భవనంలో ఆమె చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించి ఆయన మాట్లాడారు. ఐదు రోజుల్లో రామాయణాన్ని తెలుగులో అనువదించి శ్రీకృష్ణదేవరాయల మెప్పు పొందిన మొల్ల శాలివాహన కులానికి చెందిన మహిళా కావడం గర్వనీయమన్నారు.తొలి మహిళ కవయిత్రి మొల్ల స్ఫూర్తిని భావితరాలకు అందించేందుకు జిల్లా కేంద్రంలో మొల్ల విగ్రహ ఏర్పాటుకు పార్టీలకతీతంగా కలిసి రావాలన్నారు. ఈ కార్యక్రమంలో పట్టణ ట్రాఫిక్ ఎస్ఐ నరేష్, కౌన్సిలర్ రాపర్తి శ్రీనివాస్, శాలివాహన సంఘం జిల్లా అధ్యక్షులు ఖమ్మంపాటి రేణు బాబు, పట్టణ అధ్యక్షులు సలిగంటి నాగయ్య, నాయకులు సిరివెళ్ల శబరి నాథ్, సలిగంటి వీరేందర్, సలిగంటి శ్రీనివాస్, మద్దికుంట్ల చింటూ, ప్రభాకర్, నిమ్మనగొటి వెంకన్న, రాంబాబు, మధు, మోహన్, సిరికొండ నాగయ్య, లింగాల గుంశావళి తదితరులు పాల్గొన్నారు.

కోదాడరూరల్:పట్టణంలోని రంగా థియేటర్ చౌరస్తాలో మొల్లమాంబ జయంతి కార్యక్రమాన్ని కుమ్మరి కులస్తుల ఆధ్వర్యంలో సోమవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించి పలువురు మాట్లాడారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు మొల్లమాంబ జయంతి ఉత్సవాలను అధికారికంగా నిర్వహించాల న్నారు. అనంతరం మొల్లమాంబ జీవిత చరిత్ర గురించి తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మామిడి రామారావు, చలిగంటి రామారావు, పోరళ్ల సత్యనారాయణ, చలిగంటి లక్ష్మణ్, సిలివేరు నరసింహారావు, గడియారం శ్రీను, చలిగంటి ప్రసాద్, సలిగంటి మురళి, అఖిల్, పీ.సూర్యనారాయణ, మొగిలిచర్ల నాగరాజు, పీ.సతీష్, దామెర రవి, సీహెచ్.రమేష్, సీహెచ్ .రంగా, పీ.శివ, దాము తదితరులు పాల్గొన్నారు.

పడకేసిన పౌర సేవా పత్రం

- సమాచారం అందేనా....?

నవతెలంగాణ-పెన్‌పహాడ్



ప్రభుత్వ కార్యాలయాలు, సంస్థల నుండి సమాచారాన్ని అడిగి తీసుకునే అధికారమే 'సమాచార హక్కు'. పాలనలో పారదర్శకతను పెంచి అవినీతిని అరికట్టేదే సమాచార హక్కు చట్టం. భారత ప్రభుత్వం 12 అక్టోబర్ 2005 న సమాచార హక్కు చట్టాన్ని దేశం అంతటా అమలులోకి తెచ్చింది. దీనిని ఉపయోగించుకుని ప్రభుత్వ పనులకు సంబంధించిన సమాచారాన్ని పౌరులెవరైనా పొందవచ్చు. ఒకప్పుడు పార్లమెంటు లేక విధానసభ, విధాన పరిషత్ సభ్యులకు గల ఈ సౌకర్యాన్ని, ఈ చట్టం ద్వారా ప్రజలందరికీ కలిగింది. ప్రభుత్వ కార్యాలయాలు, అధికారులు పౌరులు అడగకపోయినా వారంతటవారే విధివిధానాలు, ఉద్యోగుల బాధ్యతలు మొదలైన 17 అంశాల గురించి సమాచారం ఇవ్వాలి. దీని ప్రకారం ప్రతి ప్రభుత్వ కార్యాలయంలో సహాయ పౌర సమాచార అధికారి, పౌర సమాచార అధికారుల పేర్లు, అప్పిలెట్ అధికారుల పేర్లు, వారి ఫోన్ నెంబర్లను ప్రజలకు కనిపించే విధంగా బోర్డు మీద స్పష్టంగా రాసి పౌర సేవా పత్రాన్ని ఉంచాలి. కానీ సమాచార హక్కు చట్టం-2005 క్షేత్రస్థాయిలో అమలు చేయడంలో అధికారుల నిర్లక్ష్యం అడుగడుగునా కనిపిస్తోంది. ప్రభుత్వ రంగాల్లో సమాచారం అందించేందుకు కనీస బోర్డులు కాని, సమాచార కేంద్రాలు కాని ఎక్కడా కనిపించని పరిస్థితి నెలకొంది.

పీహెచ్సిలో పడకేసిన పౌర సేవా పత్రం

మండల కేంద్రంలోని ప్రభుత్వ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో కనీసం సమాచార హక్కు చట్టం బోర్డులు ఎక్కడా కనిపించడం లేదు. అంతే కాక పౌర సేవా పత్రాన్ని తీసి పక్కకి పడేసినట్లుగా పడేశారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు దృష్టిసారించి సమాచార హక్కు బోర్డు ఏర్పాటు చేసి పారదర్శకంగా చట్టాన్ని అమలు చేయాలని ప్రజలు కోరుతున్నారు.

పంచాయతీ కార్మికుల సమస్యలు పరిష్కరించాలి

- సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షులు శీలం శ్రీను

నవతెలంగాణ-హుజూర్‌నగర్‌టౌన్



గ్రామపంచాయతీ కార్మికుల సమస్యలు పరిష్కరించాలని సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షులు శీలం శ్రీను డిమాండ్ చేశారు. సోమవారం పట్టణంలోని మండల పరిషత్ కార్యాలయం ముందు నిర్వహించిన పంచాయతీ కార్మికుల ధర్నాలో ఆయన పాల్గొని మాట్లాడారు. కార్మికులకు ప్రతినెలా క్రమం తప్పకుండా వేతనాలు అందజేయాలన్నారు. గత కొద్ది నెలలుగా వేతనాలు అందక జీవన ప్రమాణం దెబ్బతిని బీబీ పేటలో ఆత్మహత్య చేసుకున్న కార్మికుని కుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకోవాలని కోరారు. కార్మికులకు కనీస వేతనం రూ.26 వేలు అందజేయాలని, అర్హులైన కార్మికులకు ప్రమోషన్లు కల్పించాలన్నారు. పంచాయతీ కార్మికులను పర్మినెంట్ చేయాలని, మల్టీపర్పస్ విధానాన్ని రద్దు చేయాలని డిమాండ్ చేశారు. పెండింగ్‌లో ఉన్న కార్మికుల వేతనాలను వెంటనే విడుదల చేయాలని, లేకపోతే సీఐటీయూ ఆధ్వర్యంలో రాష్ట్రవ్యాప్తంగా ఆందోళన చేపడుతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సురభి వెంకటేశ్వర్లు, ఉప్పల వీరారెడ్డి, శ్రీను, చంటి, రత్నం, కొండలు, ఎల్లమ్మ, సైదమ్మ, హుస్సేన్, గౌస్, నాగరాజు, వెంకటరెడ్డి, వెంకటేశ్వర్లు, పుల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

ప్రజలు ఆధ్యాత్మికతను పెంపొందించుకోవాలి



- విద్యుత్ శాఖ మంత్రి గుంటకండ్ల జగదీశ్ రెడ్డి

నవతెలంగాణ -నూతనకల్

ప్రజలు ఆధ్యాత్మికతను పెంపొందించుకోవాలని రాష్ట్ర విద్యుత్ శాఖ మంత్రి గుంటకండ్ల జగదీష్ రెడ్డి, తుంగతుర్తి శాసనసభ్యులు గాదరి కిషోర్ కుమార్ అన్నారు. సోమవారం మండల పరిధిలోని మిర్యాల గ్రామంలో నిర్వహించిన బొడ్రాయి, ముత్యాల అమ్మవారు, పోతరాజుల విగ్రహ ప్రతిష్టాపన కార్యక్రమంలో పాల్గొని ప్రత్యేక పూజలు చేశారు.అనంతరం మాట్లాడుతూ ప్రజలందరూ ఆధ్యాత్మిక భావనను పెంపొందింపజేసుకోవాలన్నారు. ఆధ్యాత్మికత తోనే మనసుకు ప్రశాంతత లభిస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ పిఎసిఎస్ చైర్మన్ కనకటి సునీత వెంకన్న, ఎంపీపీ భూరెడ్డి కళావతి సంజీవరెడ్డి, జెడ్పిటిసి కందాల దామోదర్ రెడ్డి, వైస్ ఎంపీపీ జక్కి పరమేష్, టిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు మున్న మల్లయ్య యాదవ్, మండల ప్రధాన కార్యదర్శి బత్తుల సాయిలు గౌడ్, ఉప సర్పంచ్ మన్యం రమేష్, దేవాలయ కమిటీ చైర్మన్ కనకటి పల్ల వెంకన్న, గ్రామ శాఖ అధ్యక్షులు పెద్దింటి మధు, ఆలయ కమిటీ సభ్యులు, గ్రామ ప్రజలు, భక్తులు తదితరులు పాల్గొన్నారు.

శ్రీరాఘవేంద్రలో వీడ్కోలు సమావేశం



తిరుమలగిరి:మండల కేంద్రంలోని శ్రీ రాఘవేంద్ర జూనియర్ కళాశాలలో సోమవారం ఘనంగా వీడ్కోలు సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ నెల్లుట్ల రాజు మాట్లాడుతూ విద్యార్థులు విద్యార్థి దశలోనే ఉన్నత లక్ష్యాలను ఎంపిక చేసుకుని వాటిని సాధించడానికి నిరంతరం కృషి చేయాలన్నారు. కరస్పాండెంట్ తీగుళ్ల శ్రీనివాస్ మాట్లాడుతూ తిరుమలగిరి మండలంలో కళాశాల స్థాపించిన నాటి నుండి నేటి వరకు అత్యుత్తమ ఫలితాలతో ఒక తిరుగులేని శక్తిగా శ్రీ రాఘవేంద్ర కళాశాల పేరొందుతుందన్నారు. వైస్ ప్రిన్సిపాల్ సంగేపాక ప్రభాకర్ మాట్లాడుతూ సమాజంలో మంచి హోదా, గుర్తింపు రావాలంటే చదువే శరణ్యమన్నారు. అనంతరం ఇంటర్ మొదటి ,ద్వితీయ విద్యార్థులు కళాశాలలో తమ అనుభవాలను గుర్తు చేసుకున్నారు. విద్యార్థులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు పలువురిని ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో అధ్యాపకులు వీరన్న, సైదులు, ప్రవీణ్, సురేందర్, కరుణ, గీత వేమన మరియు విద్యార్థిని విద్యార్థులు తదితరు లు పాల్గొన్నారు.




కంటి వెలుగు కార్యక్రమాన్ని నిరంతరం కొనసాగించాలి

సూర్యాపేటకలెక్టరేట్:తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన కంటి వెలుగు కార్యక్రమాన్ని మూడేళ్ల కు ఒక్కసారి కాకుండా నిరంతరం కొనసాగించాలని సీపీఐ పట్టణ కార్యదర్శి బూర వెంకటేశ్వర్లు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సోమవారం స్థానిక ముఖ్య కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో ఐదు సంవత్సరాల బాబు నుంచి వృద్ధుల వరకు ప్రతి ఒక్కరు కంటి సమస్యలతో బాధపడుతున్నారని అలాంటి తరుణంలో సీఎం కేసీఆర్ తీసుకున్న నిర్ణయాన్ని స్వాగతిస్తూ ఈ కంటి వెలుగు కార్యక్రమం ప్రతిరోజు ప్రభుత్వ అర్బన్ సెంటర్లో పర్మెంటుగా ఏర్పాటు చేసి ఉంటే బాగుంటుందన్నారు. ఈ కార్యక్రమంలో పట్టణ కార్యవర్గ సభ్యులు బొమ్మగాని శ్రీనివాస్, నిమ్మల ప్రభాకర్, ఏఐఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షులు గోపగాని రవికుమార్, తదితరులు పాల్గొన్నారు.

చాంపులాల్ స్వామి జాతర వేలం

చివ్వేంల :మండలంలోని పులి తండా (గుడి తండ)లో శ్రీశ్రీశ్రీ చాంపులాల్ జాతర ఏప్రిల్ 6,7 తేదీల్లో జాతర సందర్భంగా వ్యాపారులకు హక్కు నిమిత్తం బహిరంగ వేలం సోమవారం ఆలయం ప్రాంగణంలో నిర్వహించారు. మిఠాయిలు శ్రీనివాస్ రూ.64000,వరి పేలాలు (బొంగులు)నాగరాజు 29000, కొబ్బరికాయలు నగేష్ 36000 వేలం దక్కించుకున్నారు. తలనీలాలు సేకరణ వాయిదా వేశారు. తిరిగి 15న వేలంపాట నిర్వహించనున్నట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో ఎంపీవో గోపి, సర్పంచ్ ధారావత్ వీరన్న, పంచాయతీ కార్యదర్శులు బొల్లం అశోక్ కుమార్, చలమయ్య, ఆదినారాయణ,స్థానికులు తదితరులు పాల్గొన్నారు.



నేడు ఉచిత గుండె వైద్య శిబిరం

నవతెలంగాణ -ఆలేరుటౌన్

మండల కేంద్రంలో మంగళవారం ఆలేరు గ్రామీణ వైద్యుల సంఘం అధ్యక్షులు మంగళపల్లి నాగరాజు ఆధ్వర్యంలో పోచమ్మ గుడి ఆవరణలో ఉచిత గుండె వైద్య శిబిరం నిర్వహించనున్నట్టు నిర్వాహకులు సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. బీపీ, బీఆర్‌బీఎస్, 2 డి ఏకో, ఈసీజీ , డాక్టర్ కన్సల్టేషన్, కార్డియాలజీ, జనరల్ ఫిజీషియన్, హైదరాబాద్ ప్రతిమ హాస్పిటల్ వైద్య పరీక్షలు వైద్య నిపుణులచే ఉచితంగా నిర్వహించనున్నట్టు తెలిపారు. పట్టణ, పరిసర ప్రాంత ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

సీఎంఆర్ఎఫ్ చెక్కు అందజేత

నవతెలంగాణ- భువనగిరిరూరల్



హైదరాబాదులోని ఎమ్మెల్యే కార్యాలయంలో భువనగిరి మండలం టీఎన్ తిమ్మాపురం గ్రామానికి చెందిన పిన్నము నరేష్‌కు మంజూరైన సీఎంఆర్ఎఫ్ ఎల్‌ఓసీ చెక్కు రూ.లక్ష ఎమ్మెల్యే పైళ్ల శేఖర్ రెడ్డి సోమవారం అందజేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ పిన్నం లతా రాజు, పాల సంఘం చైర్మన్ జిన్నా నరసింహ, జిన్న బాలయ్య, దంతూరి నరసింహ, కురిమిండ్ల రాజు పాల్గొన్నారు.

గంట ముందే పరీక్షా కేంద్రాలకు చేరుకోవాలి

- ఇంటర్మీడియట్ పరీక్షల పై కలెక్టర్ సమీక్ష
- పరీక్షలు నిర్వహణకు అన్ని ఏర్పాట్లు పూర్తి
- ఒక్క నిమిషం నిబంధన అమల్లో ఉంది
- సెంటర్ వద్ద 144 సెక్షన్ విధింపు
- యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి

నవతెలంగాణ- భువనగిరి రూరల్



ఇంటర్మీడియట్ పరీక్షలకు హాజరయ్యే విద్యార్థులు ఒక గంట ముందుగానే హాల్ టిక్కెట్ తో పరీక్షా కేంద్రాలకు చేరుకోవాలని జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి తెలిపారు. సోమవారం కాన్ఫరెన్స్ హాలులో అధికారులతో ఇంటర్మీడియట్ పరీక్షల నిర్వహణకు చేపట్టిన చర్యలను కలెక్టర్ సమీక్షించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, ఇంటర్మీడియట్ పరీక్షల నిర్వహణకు అన్ని ఏర్పాట్లతో సిద్ధంగా ఉన్నట్టు తెలిపారు. జిల్లాలో పరీక్షల నిర్వహణకు 9121147135, 08685-293312 నెంబర్లతో కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేశామన్నారు.. ఈనెల 15 నుండి ఏప్రిల్ 4 వ తేదీ వరకు ఉదయం 9 గంటల నుండి మధ్యాహ్నం 12 గంటల వరకు పరీక్షలు జరుగుతాయన్నారు. మొదటి సంవత్సరం విద్యార్థులు 6206, రెండవ సంవత్సరం విద్యార్థులు 7103 మంది కలిపి మొత్తం 13,309 మంది విద్యార్థులు పరీక్షలకు హాజరవుతున్నారని తెలిపారు. జిల్లాలో భువనగిరి డివిజన్లో భువనగిరి 9, ఆలేరు 2, యాదగిరిగుట్ట 1, మోత్కూరు 2, రాజపేట 1, బొమ్మలరామారం 2, చౌటుప్పల్ డివిజన్లో రామన్నపేట 2, వలిగొండ 2, చౌటుప్పల్ 5, పోచంపల్లి 2, నారాయణపూర్ 3, మండలాలలో మొత్తం 31 పరీక్షా కేంద్రాలను ఏర్పాటు చేసినట్టు తెలిపారు. పరీక్షల కట్టుదిట్టమైన నిర్వహణకు ఒక ఫ్లయింగ్ స్క్వాడ్, ఒక జిల్లా ఎడ్యుకేషన్ కమిటీ టీమ్, రెండు సిట్టింగ్ స్క్వాడ్స్ టీములు పరిశీలిస్తాయని, అలాగే ముగ్గురు కస్టోడియన్స్ పరీక్షా కేంద్రాలను తనిఖీ చేస్తాయని, సీసీ కెమెరాల పర్యవేక్షణ ఉంటుందని తెలిపారు. పరీక్షలకు హాజరయ్యే విద్యార్థుల కోసం ఆర్టీసీ బస్సులను సకాలంలో పరీక్షా కేంద్రాలకు చేరుకునే విధంగా తగిన చర్యలు తీసుకోనున్నట్టు తెలిపారు. పరీక్షా కేంద్రాలలో మంచినీటి వసతి, టాయ్లెట్స్ సౌకర్యం కల్పించినట్టు తెలిపారు. ఓఆర్ఎస్ ప్యాకెట్స్, మందులతో మెడికల్ పాయింట్ ఉంటుందని, పరీక్షా సమయంలో విద్యుత్ సరఫరాలో ఎలాంటి అంతరాయం కలుగకుండా విద్యుత్ శాఖ చర్యలు చేపట్టిందని తెలిపారు. పరీక్షా కేంద్రాల వద్ద 144 సెక్షన్ అమలులో వుంటుందని, జీరాక్సు సెంటర్స్ మూసివేయడం జరుగుతుందని తెలిపారు. పరీక్షలు రాస్తున్న 29 ప్రయివేటు కళాశాలల యాజమాన్యం విద్యార్థుల ఫీజుతో నిమిత్తం లేకుండా హాల్ టిక్కెట్స్ జారీ చేయాలని, ఎలాంటి ఇబ్బందులకు గురి చేయవద్దని ఆదేశించారు. ఇంటర్మీడియట్ పరీక్షలకు హాజరయ్యే విద్యార్థులు ఒక గంట ముందుగానే హాల్ టిక్కెట్ తో పరీక్షా కేంద్రాలకు చేరుకోవాలని విద్యార్థులకు సూచిస్తూ పరీక్షా సమయం ఉదయం 9 గంటల తరువాత ఒక్క నిమిషం ఆలస్యమైనా పరీక్ష హాలుకు అనుమతించబోమన్నారు. పరీక్షకు హజరయ్యే విద్యార్థులు తమ వెంట ఎలక్ట్రానిక్ వస్తువులు, మొబైల్ ఫోన్, క్యాలిక్యులేటర్ తీసుకొనిరావడానికి అనుమతి లేదని సూచించారు. ఈ సమావేశంలో జిల్లా స్థానిక సంస్థల అదనపు కలెక్టరు దీపక్ తివారీ, చౌటుప్పల్ రెవిన్యూ డివిజనల్ అధికారి కెవి. ఉపేందర్రెడ్డి, అసిస్టెంట్ పోలీసు కమిషనర్ వెంకటరెడ్డి, జిల్లా ఇంటర్మీడియట్ నోడల్ అధికారి రమణి, ఆర్టీసీ డివిజనల్ మేనేజరు శ్రీనివాస గౌడ్, డివిజనల్ అడ్మినిస్ట్రేటివ్ అధికారి ఎం.ఉపేందర్రెడ్డి, పోస్టల్ శాఖ అధికారి వీరనారాయణ, కలెక్టరేట్ పరీక్షల విభాగం సూపరింటెండెంట్ గిరిధర్, విద్యాశాఖ అధికారి కృష్ణారెడ్డి, అధికారులు పాల్గొన్నారు.

బస్తీ దావఖానలను సద్వినియోగం చేసుకోవాలి

ఎమ్మెల్యే పైళ్ల శేఖర్ రెడ్డి

నవతెలంగాణ - భువనగిరి



మున్సిపాలిటీ పరిధిలో తారకరామ్ నగర్ 32 వార్డులో, 5 వార్డు, 21వ వార్డుల్లో ఏర్పాటు చేసిన బస్తీ దావఖానాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని ఎమ్మెల్యే పైళ్ల శేఖర్ రెడ్డి అన్నారు. సోమవారం వాటిని ప్రారంభించి ఆయన మాట్లాడారు. జిల్లాలో మొదటిసారిగా పట్టణంలో బస్తీ దావఖానాలను ఏర్పాటు చేసుకోవడం సంతోషంగా ఉందన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్‌కు, మంత్రి హరీష్ రావుకు కృతజ్ఞతలు తెలిపారు. బస్తీదావఖానాలో ఉచితంగా 108 రకాల మందులు, రోగనిర్ధారణ పరీక్షలు, ఉదయం 9 గంటల నుండి సాయంత్రం 4గంటల వరకు డాక్టర్లు అందుబాటులో ఉంటారని తెలిపారు. ఈ అవకాశాన్ని కాలనీవాసులు సద్వినియోగం చేసుకోవాలని పేర్కొన్నారు. ఏరియా హాస్పిటల్ లో ఏర్పాటు చేసిన డయాలసిస్ సెంటర్‌ను ప్రజలు వినియోగించుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలోజిల్లా వైద్య అధికారి మల్లికార్జున్ రావు, గ్రంథాలయ సంస్థల చైర్మెన్ జడల అమరేందర్ గౌడ్ ,మున్సిపల్ చైర్మెన్ ఎనబోయిన ఆంజనేయులు, వైస్ చైర్మెన్ చింతల కిష్టయ్య, కౌన్సిలర్ ఏవి కిరణ్ కుమార్, కమిషనర్ నాగిరెడ్డి పాల్గొన్నారు.

ప్రజావాణి ఫిర్యాదులను వెంటనే పరిష్కరించాలి

- కలెక్టర్ పమేలా సత్పతి

నవతెలంగాణ -భువనగిరిరూరల్



ప్రజావాణిలో వచ్చిన ఫిర్యాదుల పరిష్కారానికి వెంటనే చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టరు పమేలా సత్పతి అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో ప్రజల నుండి వివిధ సమస్యలపై 26 ఫిర్యాదులను స్వీకరించారు. రెవిన్యూ శాఖ 16, మత్స్యశాఖ 2, మున్సిపాలిటీ 2, పంచాయితీ శాఖ, మైనారిటీ శాఖ, సహకారశాఖ, భువనగిరి ప్రభుత్వ ఏరియాసుపత్రి, గ్రామీణాభివృద్ధి శాఖ, పంచాయతీరాజ్ శాఖలు ఒక్కొక్కటి చొప్పున ఉన్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ దీపక్ తివారీ, జిల్లా రెవిన్యూ అదనపు కలెక్టర్ డి.శ్రీనివాసరెడ్డి, కలెక్టరేట్ పరిపాలన అధికారి ఎం.నాగేశ్వరా చారి, జిల్లా అధికారులు పాల్గొన్నారు.

చైన్ స్నాచింగ్ దొంగల అరెస్టు

- మూడున్నర తులాల పుస్తెలతాడు, హోండా యాక్టివా,రెండు సెల్ ఫోన్లు స్వాధీనం
- డీసీపీ రాజేశ్‌చంద్ర

నవతెలంగాణ- భువనగిరిరూరల్



చైన్‌స్నాచింగ్‌కు పాల్పడుతున్న దొంగలను అరెస్టు చేసినట్టు డీసీపీ రాజేశ్‌చంద్ర తెలిపారు. సోమవారం స్థానిక డీసీపీ కార్యాలయంలో ఆయన విలేకర్లకు వివరాలు వెల్లడించారు. రామన్నపేటకు చెందిన బైరబోయిన వినయ్ మోత్కూర్‌లోని ఒక బ్యాంకులో ప్రయివేటు సెక్యూరిటీ గార్డుగా పనిచేస్తున్నాడు. ఈ నెల 11 తన డ్యూటీ ముగించుకొనిహోండా యాక్టివా స్కూటీపై ఇంటికి వస్తూ మార్గమధ్యంలో వలిగొండ మండలం వేములకొండ గ్రామ శివారులో లక్ష్మాపురం రోడ్డు వైపు ఒంటరిగా మహిళ వెళ్తుండగా చూశాడు. ఆమె మెడలో బంగారు పుస్తెలతాడును చూశాడు. ఆమె పొలం వద్దకు వెళ్లగా అక్కడికి వెళ్లి ఆమె మెడలో ఉన్న రెండు వరుసలో బంగారు పుస్తెల తాడును లాక్కొని స్కూటీపై పారిపోయాడు. వినయ్ ఈ నెల12న ఆదివారం అతని స్నేహితుడు రెకరేషన్ వర్కర్‌గా పనిచేస్తున్న మేకల సంపత్‌కు ఫోన్ చేసి దొంగతనం చేసిన బంగారు గొలుసును భువనగిరిలో అమ్ముదామని పిలిచాడు. ఇద్దరు కలిసి స్కూటీ పై భువనగిరికి వెళ్తుండగా వలిగొండ మండలం నాగారం ఎక్స్ రోడ్ వద్ద పోలీసులు వారిని పట్టుకుని విచారించారు. దొంగతనం చేసినట్టుగా ఒప్పుకున్నాడు. వారి వద్ద బంగారు పుస్తెలతాడు, యాక్టివా బైక్, రెండు సెల్ఫోన్లను స్వాధీనం చేసుకొని సోమవారం రిమాండ్‌కు తరలించారు. రాచకొండ కమిషనరేట్ సీపీడీఎస్ చౌహాన్ నేతృత్వంలో యాదాద్రి భువనగిరి జోన్ పోలీసుల ఆరు బృందాలుగా ఏర్పాటు చేసి నిరసన కోసం గాలింపు చర్యలు చేపట్టి జిల్లా వ్యాప్తంగా అనేక కూడల మెగా పెట్టి నిరసన అదుపులోకి తీసుకున్నట్లు తెలిపారు. ఈ ఆపరేషన్లో అత్యంత ప్రతిభ కనబరిచిన వలిగొండ ఎస్సై ప్రభాకర్, చౌటుప్పల్ సిఐ మల్లికార్జునలను రాచకొండ కమిషనరేట్ సీపీ, డీసీపీలు అభినందించారు.

రోడ్డు ప్రమాదంలో తండ్రీ కొడుకులు మృతి

నవతెలంగాణ -యాదగిరిగుట్టరూరల్

రోడ్డు ప్రమాదంలో తండ్రీ కొడుకులు మృతిచెందినసంఘటన సోమవారం ఉదయం మండలంలోని రామాజీపేట వద్ద జరిగింది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం...ఎద్ది రమేష్, అతని కుమారుడు పెద్ది అభిషేక్‌లు యాక్టివా బైకుపై నల్లబెల్లి నుండి చిలుక నగర్, ఉప్పల్‌కు వెళ్తుండగా రామాజీపేట గ్రామంలోని టీ స్టాల్ వద్దకు రాగానే ఆ గ్రామపంచాయతీకి చెందిన ట్రాక్టర్ రాంగ్ రూట్‌లో వచ్చి ఢీ కొట్టింది. దీంతో అభిషేక్(14) అక్కడిక్కడే మృత్తి చెందగా , రమేష్(38)కు తీవ్ర గాయాలు కావడంతో గాంధీ ఆస్పత్రికి తరలించారు. పరిస్థితి విషమించడంతో రమేష్ మృతిచెందాడు. ఈ మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్టు ఎస్ఐ రామకృష్ణా రెడ్డి తెలిపారు.





అర్హులకు పింఛన్లు వెంటనే ఇవ్వాలి

నవ తెలంగాణ -భువనగిరి రూరల్

అర్హులైన నిరుపేదలందరికీ పెన్షన్లు వెంటనే ఇవ్వాలని, ,ఇండ్లు లేని పేదలకు డబుల్ బెడ్ రూం ఇండ్లు, సొంత జాగ ఉంటే రూ.5 లక్షలు,నిరుద్యోగ యువతకు రూ.3వేల నిరుద్యోగ భృతి ప్రకటించాలని పీసీసీ కమిటీ మెంబర్ తంగెనపల్లి రాజకుమార్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సోమవారం ఆయన మండలంలోని హనుమాపురం గ్రామంలో ప్రజ సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ప్రజా సమస్యలను పరిష్కరించాలని లేని యెడల పెద్దఎత్తున ఉద్యమం చేపడతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఏనుగు దర్మారెడ్డి,తుమ్మేటి వెంకటేష్,నాయిని అంజయ్య,రంగ మల్లేష్, నాగపురి దేవేందర్, గోమారి, ఎల్లారెడ్డి, బాలనర్సింహా, బాలరాజు, సుదాకర్, ఉపేందర్, రవి గ్రామప్రజలు తదితరులు పాల్గొన్నారు

గంటసేపే మండల సర్వసభ సమావేశం

నవతెలంగాణ -ఆలేరురూరల్



మండలంలోని పలు శాఖల సంబంధిత అధికారులు సమయపాలన పాటించకపోవడంతో గంటసేపే సర్వసభ సమావేశం నిర్వహించామని ఎంపీపీ గంధమల్ల అశోక్ మండిపడ్డారు. సోమవారం స్థానిక ఎంపీడీవో కార్యాలయంలో మండల సర్వసభ సమావేశం నిర్వహించి ఈ కార్యక్రమానికి వారు హాజరై ఈ సందర్భంగా మాట్లాడుతూ సర్వసభ సమావేశానికి మూడు నాలుగు శాఖల వారే హాజరయ్యారని పేర్కొన్నారు. మిగతావారు రాకపోవడంతో రాకపోవడంతో గ్రామాలలో ఉండే సమస్యలు తెలియడం లేదన్నారు .అనంతరం గ్రామ సర్పంచులు మాట్లాడుతూ గ్రామాలలో సంక్షేమ పథకాల పనులు చేపట్టినప్పటికీ వాటి బిల్లులు రాకపోవడం బాధాకరమన్నారు. గ్రామాలలో నీటి సమస్య అధికంగా ఉందన్నారు .వ్యవసాయ అధికారులు గ్రామాల వైపు రావడానికి మొహం చాటేసుకుంటున్నారన్నారు .ఈ కార్యక్రమంలో ఎంపీడీవో జ్ఞాన ప్రకాష్ రావు, వైస్ ఎంపీపీ గాజుల లావణ్య వెంకటేష్ ,సూపర్డెంట్ వెంకటరమణ, సారాజీపేట వైద్యాధికారి నవీన్ కుమార్ ,ఏపిఎం మీనా ,గ్రామ సర్పంచులు శ్రీశైలం, లక్ష్మి ,ఎంపీటీసీలు సొంటెం కవిత, బత్తుల నరేందర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

బీజేపీ డైలాగులకే పరిమితం

- 9ఏండ్లలో 9రాష్ట్ర ప్రభుత్వాలను కూల్చివేసిన ఘనత వారిదే
- కేంద్ర దర్యాప్తు సంస్థల దుర్వినియోగం
- తెలంగాణ అభివృద్ధి వైపు పయనం
- అక్టోబర్ ,నవంబర్‌లో రాష్ట్ర ఎన్నికలు

నవతెలంగాణ - భువనగిరి

కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం డైలాగులకే పరిమితమవుతుందని బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షులు కంచర్ల రామకృష్ణారెడ్డి విమర్శించారు. సోమవారం జిల్లాకేంద్రంలోని ఆ పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. కేంద్రంలో అధికారంలోకి వచ్చిన బీజేపీ తొమ్మిదేండ్ల పాలనలో తొమ్మిది రాష్ట్ర ప్రభుత్వాలను ఆక్రమంగా కూల్చివేసిందన్నారు. ప్రజాస్వామ్యాన్ని తుంగలో తొక్కిందన్నారు. కేంద్ర దర్యాప్తు సంస్థలు ఐటీ, ఈడీ, సీపీఐ లాంటి వాటిని దుర్వినియోగం చేస్తుందని విమర్శించారు. కేసీఆర్ నాయకత్వంలో తెలంగాణ అభివృద్ధి వైపు ప్రయాణిస్తోందన్నారు. దేశంలో ఎక్కడ లేని విధంగా రైతుబంధు, ఆసరా, మిషిన్ భగీరథ, మిషన్ కాకతీయ, డబుల్ బెడ్ రూమ్ లాంటి ఎన్నో పథకాలను తీసుకొచ్చిందన్నారు. పారిశ్రామిక, వ్యవసాయ రంగంలో ఎవరు ఊహించిన విధంగా తెలంగాణ అభివృద్ధి చెందిందన్నారు. ఉమ్మడి రాష్ట్రంలో 26 లక్షల ఎకరాల భూమి సాగవుతే ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం ఏర్పడ్డ తర్వాత 56 లక్షల ఎకరాల భూమి సాగులోకి వచ్చిందన్నారు. అక్టోబర్, నవంబర్ నెలలో ఎన్నికలు జరిగే అవకాశముందని తెలిపారు. నాయకులను, కార్యకర్తలను అప్రమత్తం చేస్తున్నామన్నారు. మార్చ్, ఏప్రిల్ నెలలో 10 గ్రామాలకు ఒక యూనిట్‌గా ఆత్మీయ సమ్మేళనం నిర్వహించి ప్రజా సంక్షేమ కార్యక్రమాలను వివరిస్తామన్నారు. బీజెపి కర్ణాటక ఎమ్మెల్యే 40శాతం కాంట్రాక్టులకు కమిషన్ ఇస్తే తప్ప పనులు కావని చెప్పడం వారి అవినీతి తార స్థాయికి చేరిందని అర్థమవుతుందన్నారు. ప్రతిపక్ష పార్టీ నాయకులను ప్రలోభాల గురిచేయడం, భయపెట్టడం చేసి రాజగోపాల్ రెడ్డి, సీఎం రమేష్ లాంటి వ్యక్తులను తమ పార్టీలో చేర్చుకున్నారన్నారు. బీజేపీకి తెలంగాణలో స్థానం లేదన్నారు. తెలంగాణ రాష్ట్రంలో చేసిన అభివృద్ధి బీఆర్ఎస్ ద్వారా దేశం అన్ని రాష్ట్రాల్లో చేస్తామన్నారు. రాబోయే ఎన్నికలలో తామకు పోటీ కాంగ్రెస్‌నని అది రెండవ స్థానంలో ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు మామిడాల భానుచందర్, సిల్వేరుశేఖర్, నాగరాజు, బాలాసింగ్ నాయక్, భరత్ పాల్గొన్నారు.

నేడు జూలూరు పీఏసీస్ ఎదుట ధర్నా

నవతెలంగాణ-భూదాన్‌పోచంపల్లి

మండల పరిధిలోని జూలూరు గ్రామంలో ప్రాథమిక వ్యవసాయ పరపతి సంఘం ఎదుట నేడు జరిగే ధర్నా కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని రైతు సంఘం జిల్లా సహాయ కార్యదర్శి కోట రామచంద్రారెడ్డి కోరారు. సోమవారం.ఆయన విలేకరుల సమావేశంలోమాట్లాడుతూ రైతాంగానికి అన్ని విధాలా ప్రభుత్వం నుండి సహకారం అందించడానికి తగిన సూచనలు సలహాలు చైతన్యం కల్పించడానికి నూతన వ్యవసాయ విధానాన్ని తెలియజేయడానికి ఏర్పాటుచేసిన ప్రాథమిక వ్యవసాయ పరపతి సంఘం నేడు అవినీతికి మారిందని అన్నారు జూలూరు ప్రాథమిక వ్యవసాయ పరపతి సంఘం లో రైతుల నుండి వచ్చిన వడ్డీలు చెల్లిస్తుంటే ఆ వడ్డీలను సొసైటీ ఖాతాలో జామ చేయలేదన్నారు. రైతుల సొమ్మును ఖాతాలలో జామ చేయాలని వెంటనే సమస్యను పరిష్కరించి 44 లక్షలను రికవరీ చేయాలని అవకతవక లకు పాల్పడిన వారిపై వెంటనే చర్యలు తీసుకోవాలకోరారు. ఈ కార్యక్రమంలో నాజయకులు కార్యదర్శి పగిళ్ల లింగారెడ్డి , మంచాల మధు , దాసరి రాజు బుగ్గ లక్ష్మయ్య తదితరులు పాల్గొన్నారు .



యాదాద్రి భువనగిరి జిల్లాలో ఇసుక మాఫియాను అరికట్టాలి

నవతెలంగాణ - భువనగిరి

జిల్లాలో ఇసుక మాఫియాను అరికట్టాలని సీపీఐ జిల్లా కార్యదర్శి గోద శ్రీరాములు డిమాండ్‌చేశారు. తెలంగాణ రైతు సంఘం జిల్లా కౌన్సిల్ సమావేశం జిల్లా కేంద్రంలోని సీపీఐ కార్యాలయంలో ఆ సంఘం జిల్లా అధ్యక్షులు పైళ్ల యాది రెడ్డి అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లాలో అక్రమంగా తరలిస్తున్న ఇసుకను అరికట్టాలన్నారు. గ్రామాలలో రైతులు చాలా ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఆవేదన వ్యక్తపరిచారు. ఈ కార్యక్రమంలో జిల్లా పార్టీ నాయకులు ఏశాల అశోక్, చెక్క వెంకటేష్, ఆరుట్ల సుశీల,రైతు సంఘం జిల్లా నాయకులుఉప్పుల కొమరయ్య, జక్క దయాకర్ రెడ్డి,తెడ్డు ఆంజనేయులు,దొండ ఎల్లయ్య, చెడే రవీందర్,సంగం గణేష్,పుట్ట రమేష్, చంద్రకళ పాల్గొన్నారు.

పరీక్షా పేపర్ లీకేజీ చేసిన వారిని కఠినంగా శిక్షించాలి

నవతెలంగాణ-మోత్కూరు

టీఎస్ పీఎస్సీ ద్వారా నిర్వహించే టౌన్ ప్లానింగ్ బిల్డింగ్ ఓవర్సీర్స్ పరీక్ష పేపర్ లీకేజీకి పాల్పడిన వ్యక్తులను ప్రభుత్వం కఠినంగా శిక్షించాలని బీసీ రిజర్వేషన్ సాధన సమితి రాష్ట్ర అధ్యక్షుడు బుర్ర శ్రీనివాస్ డిమాండ్ చేశారు. సోమవారం మోత్కూరులో ఆయన విలేకరులతో మాట్లాడుతూ ప్రభుత్వ ఉద్యోగాల కోసం లక్షలాదిమంది నిరుద్యోగులు ఎదురు చూస్తున్నారని, ఎన్నో కష్టాలకోర్చి పోటీ పరీక్షలకు సన్నద్ధమవుతారని, ప్రభుత్వం నిర్వహించే ఉద్యోగ నియామకాల పరీక్ష పేపర్ ముందస్తుగా లీకేజీ కావడం ప్రభుత్వ నిర్లక్ష్యానికి నిదర్శనంగా కనిపిస్తోందని విమర్శించారు. నిరుద్యోగులకు అన్యాయం జరిగేలా ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా ప్రభుత్వం పకడ్బందీ చర్యలు తీసుకుని ప్రభుత్వ ఉద్యోగాల పరీక్షలు నిర్వహించాలని కోరారు

కొనసాగుతున్న మండల దీక్ష

నవతెలంగాణ -రాజాపేట

మండలంలోని రఘునాథపురం గ్రామాన్ని మండలం ఏర్పాటు చేయాలని కోరుతూ చేస్తున్న రిలే నిరాహార దీక్ష సోమవారం 216వ రోజుకు చేరుకుంది. ఈ దీక్షకు కళ్లెం నర్సింహులుగౌడ్, భోగఆంజనేయులు, చల్లురిచిన్నపోచయ్య, కలకుంట్ల కొమురయ్య, బండరిరాజు, కటకం గణేష్ , కటకంనగేష్ , వడ్లకొండ నారాయణ, గోట్టిపాముల శ్రీనివాస్, గుర్రంసిద్ధిరములు, మద్దతు తెలిపారు.



పంచాయతీ కార్మికులు నిరసన

నవతెలంగాణ -బీబీనగర్

కరీంనగర్ జిల్లా బీబీపేట మండలం గ్రామపంచాయతీ ఉద్యోగి కొంగరి రాజు ఆర్థిక ఇబ్బందులతో ఆత్మహత్య చేసుకున్న సంఘటనకు నిరసనగా సోమవారం బీబీనగర్ గ్రామపంచాయతీ కార్మికులు పంచాయతీ కార్యాలయం ఎదుట నిరసన తెలిపారు. ఈ సందర్భంగా గ్రామపంచాయతీ కార్మిక సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షురాలు పొట్ట యాదమ్మ మాట్లాడుతూ చనిపోయిన ఉద్యోగి కుటుంబాన్ని ప్రభుత్వం అన్ని విధాల ఆదుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు పాశం బాలయ్య, నాయకులు యాదగిరి, స్వామి, సుధాకర్, రవి, ప్రభాకర్, అరుణ్, ఉపేందర్, మైసమ్మ, శోభ, లింగమ్మ, బాలరాజు, నరసింహ, తదితరులు పాల్గొన్నారు.

అండర్ పాస్ , మున్సిపల్ భవన నిర్మాణ పనులకు మోక్షమెప్పుడో?

- అచేతను స్థితిలో నిర్మాణ పనులు
- పట్టింపేదంటున్న ప్రజలు





నవతెలంగాణ- ఆలేరుటౌన్

ఆలేరు రైల్వే గేట్ అండర్ పాస్ ,ఆలేరు మున్సిపల్ భవన నిర్మాణం నిర్మాణ పనులు వెంటనే చేపట్టాలనిపట్టణ ప్రజలు కోరుతున్నారు. ఆలేరు అండర్ పాస్ రైల్వే గేట్ వద్ద నిర్మాణ పనులు వెనుకనుయ్యి ముందు గొయ్యి అన్న చందంగా మారింది. పురపాలక సంఘ భవన శంకుస్థాపన పనులు వెంటనే చేపడుతామని, మున్సిపల్ కార్యాలయ ఫర్నిచర్ తరలింపు సమయంలో పాలకులు చెప్పినప్పటికీ ఆచరణలో మాత్రం ఉట్టిదే అయ్యింది. రైల్వే గేట్ వద్ద అండర్ పాస్ నిర్మాణ పనులు అసంపూర్తిగా నిలిచిపోవడంతో పట్టణ ప్రజలు పురపాలక సంఘ కార్యాలయం, ప్రభుత్వ ఆసుపత్రి, హైదరాబాద్ వరంగల్ జాతీయ రహదారి బైపాస్ పై ప్రయాణం చేయాలన్న, ఎటువైపు వెళ్ళాలన్న,దాదాపు 3 నుండి 5, 6 కిలోమీటర్లు చుట్టూ తిరిగి ప్రజలు తమ కార్యపు కలపాలు నిర్వహించుకోవాల్సి వస్తుంది.

1970లో నిర్మించిన ఆలేరు మేజర్ గ్రామపంచాయతీ భవనాన్ని పాత వెలుగు కార్యాలయంకు తరలించడంతో ఆలేరు పట్టణ ప్రజల మనోభావాలను దెబ్బతీసినట్టయ్యిందని ప్రజలు వాపోతున్నారు. 1965- 70 మధ్యకాలంలో స్థానిక ప్రజా ప్రతినిధులు ప్రయాసలకోర్చి , గ్రామ ప్రజల సహకారంతో ఆరు గదులతో విశాలంగా నిర్మించిన భవనమది. పురపాలక సంఘ ఫర్నిచర్ తరలించిన, ఆరు నెలల తర్వాత కూల్చివేసి, శిధిలమును యంత్ర సహాయంతో, వాహనాలలో ఇతర చోట్లకు తరలించారు. సెప్టెంబర్‌లో గ్రామపంచాయతీ కార్యాలయ భవనం కూల్చివేశారు. నూతన పురపాలక కార్యాలయం నిర్మాణానికి 2021లోనే పురపాలక శాఖ మంత్రి కేటీ రామారావుతో, రాష్ట్ర ప్రభుత్వ విప్, స్థానిక శాసనసభ్యురాలు గొంగిడి సునీత తగ్గిన నిధులు మంజూరు చేస్తానని స్థానిక ప్రజాప్రతినిధులకు ప్రజలకు హామీ ఇచ్చారు. పార్లమెంటు సభ్యులు కోమటిరెడ్డి వెంకటరెడ్డి సైతం 50 లక్షల రూపాయలు మంజూరు చేస్తానని పాత పురపాలక సంఘ భవనం సందర్శనకు వచ్చినప్పుడు గతంలో హామీ ఇచ్చారు. భవన నిర్మాణ పనులు మాత్రం ఆచరణలో ఆమడ దూరంలో ఉన్నాయి. రైల్వే గేట్ , పురపాలక సంఘ భవన నిర్మాణ పనులు వెంటనే చేపట్టాలని పట్టణ ప్రజలు డిమాండ్ చేస్తున్నారు.

స్థానికేతర్ల పెత్తనం కారణంగానే ఆలేరు పట్టణ అభివృద్ధి కుంటుపడింది - స్థానికులు ఎండి. ఖలీల్



పట్టణాభివృద్ధిలో స్థానికేతర్ల పెత్తనంతోనే , అభివృద్ధి ఆమడ దూరం అన్న చందంగా మారింది. స్థానిక రైల్వే గేట్ వద్ద అండర్ పాస్ నిర్మాణం రెండు నెలల్లో పూర్తి కాకపోతే , దాని పరిణామాలు స్థానిక ప్రజాప్రతినిధులు, అధికారులు బాధ్యత వహించాల్సి ఉంటుంది. సిద్దిపేట, సిరిసిల్ల, గజ్వేల్ తరహాలో పట్టణంలో అభివృద్ధి పనులు జరగలి.

పాత గ్రామపంచాయతీ కార్యాలయం స్థలంలో, కొత్త పురపాలక సంఘ కార్యాలయం వెంటనే నిర్మించాలి

పగడాల రాంబాబు స్థానికులు



ఆలేరు పట్టణ మేజర్ గ్రామపంచాయతీ పురాతన భవనం అని , నూతనంగా నిర్మిస్తామని కార్యాలయాన్ని వెలుగు కార్యాలయం భవనంలోకి తరలించారు. ప్రజల ఆత్మగౌరవాన్ని స్థానిక ప్రజా ప్రతినిధులు పట్టించుకోకుండా ధర్నాలు , రాస్తారోకోలు రిలే దీక్షలు చేసినప్పటికీ, ప్రజల అభిమాతానికి విరుద్ధంగా తరలించారు. కార్యాలయాన్ని పాత స్థలంలోనే నిర్మించాలి.

పారిశుధ్య పనులు అస్తవ్యస్తం

మహిళా సమైక్య అధ్యక్షురాలు మాటూరు జానమ్మ

ఆలేరు పట్టణంలో పారిశుధ్య పనులు అస్తవ్యస్తంగా మారాయి. డ్రెయినేజీ కాలువలు ఫిబ్రవరి నెలలో శుభ్రం చేసి మళ్లీ ఇంతవరకు రాలేదు. సమస్యలను పరిష్కరించాలని పురపాలక సంఘం చైర్మెన్, అధికారుల దృష్టికి సమస్యను తీసుకువెళ్తే పారిశుధ్య కార్మికుల కొరత ఉందని వారంటున్నారు.

జాతర మహోత్సవాన్ని జయప్రదం చేయండి

నవతెలంగాణ-చింతపల్లి



ఈనెల 15, 16 తేదీలలో జరిగే ముత్యాలమ్మ వనవాస జాతరను జయప్రదం చేయాలని ఎమ్మెల్యే రవీంద్రకుమార్ అన్నారు. సోమవారం ఆలయ కమిటీ చైర్మెన్ కుంభం రామకృష్ణగౌడ్ కమిటీ సభ్యులు స్థానిక ఎమ్మెల్యే రమావత్ రవీంద్ర కుమార్, బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు కంకణాల ప్రవీణ వెంకటరెడ్డి, అండెకార్ అశోక్, కులాలు మతాలకతీతంగా ప్రతి ఒక్కరిని ఆహ్వానిస్తూ ఆహ్వాన పత్రికను అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడారు.

సమతా సైనిక్ దళ్ ఆవిర్భావా వేడుకలు

నవతెలంగాణ-డిండి

డిండి మండల కేంద్రంలో తహసీల్దార్ కార్యాలయం ముందు ఆల్ ఇండియా సమత సైనిక్ దల్ 96వ ఆవిర్భావ వేడుకలు సోమవారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా అంబేద్కర్ అవార్డు గ్రహీత, రాష్ట్ర సంయుక్త కార్యదర్శి బుర్రి వెంకన్న హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు మద్దిమడుగు బిక్షపతి జెండా ఆవిష్కరించారు. సభాధ్యక్షులు మండల అధ్యక్షులు పాతుకుల మల్లేష్, డాక్టర్ భీమ్‌రావు రాంజీ అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలతో సత్కరించారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి జిల్లా సలహాదారులు రాజారావు, జిల్లా ప్రధాన కార్యదర్శి బరపటి వెంకటయ్య మాట్లాడుతూ.. డాక్టర్ బీఆర్ అంబేద్కర్ స్థాపించిన సంఘాన్ని జిల్లాలో మొట్టమొదటిసారిగా డిండి మండలంలో జెండా ఆవిష్కరణ చేయడం చాలా సంతోషంగా ఉందన్నారు. ప్రతి ఒక్కరూ కుల, మతాలకు అతీతంగా యువకులు సంఘంలో చేరి సంఘ అభివృద్ధికి పాటుపడాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఎర్రారం, కే. గౌరారం సర్పంచులు, జిల్లా ఉపాధ్యక్షులు ఏకుల సురేష్, జిల్లా కోశాధికారి అంబికా శీను, జిల్లా నాయకులు మేడి సైదులు, ఆడెపు సతీష్, దేవరకొండ నియోజకవర్గ ప్రధాన కార్యదర్శి అందుగుల లక్ష్మీనారాయణ, కోశాధికారి పెరుమల అనిల్ కుమార్, సిహెచ్ గోపాల్, ఏకుల అంబేద్కర్, కార్యదర్శి పేర్ల యాదగిరి, డిండి మండల ఉపాధ్యక్షుడు అవుట మల్లేష్, కామేపల్లి హుస్సేన్, బర్పటి శ్రీరాజ్, బీఎస్పీ నాయకులు గోనబోయినపల్లి కామేపల్లి అంజి, ఒగ్గు అర్జున్, నాగరాజు, వెంకట్ తదితరులు పాల్గొన్నారు.

పెండింగ్ వేతనాలు ఇవ్వాలని ధర్నా

నవతెలంగాణ-దేవరకొండ

గ్రామపంచాయతీ కార్మికుల పెండింగ్ వేతనాలు వెంటనే విడుదల చేయాలని తెలంగాణ గ్రామ పంచాయతీ కార్మికుల సంఘం ఏఐటీయూసీ ఆధ్వర్యంలో సోమవారం స్థానిక ఎంపీడీవో కార్యాలయం ముందు ధర్నా చేపట్టారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షులు నూనె రామస్వామి మాట్లాడుతూ గత ఐదు నెలల నుండి మండలంలోని గ్రామపంచాయతీ కార్మికులకు వేతనాలు విడుదల చేయకపోవడంతో కార్మికుల కుటుంబాలు ఇబ్బందిపడుతున్నాయన్నారు. గ్రామపంచాయతీ కార్మికులకు వెంటనే వేతనాలు ఇవ్వాలని, లేకపోతే ఏఐటీయూసీ ఆధ్వర్యంలో నిరవధిక సమ్మె పోరాటాలు చేస్తామని హెచ్చరించారు. ఈ ధర్నాలో జూలూరి వెంకట్ రాములు, అలముని మల్లయ్య, గ్రామపంచాయతీ కార్మిక సంఘం కార్యదర్శి వీరయ్య, వలబోతు నరసింహ, పండ్ల అంజమ్మ, సుమిత్ర, శివయ్య ,వెంకటమ్మ ,వెంగయ్య, తదితరులు పాల్గొన్నారు.

పంటలు పరిశీలన

నవతెలంగాణ-చండూర్



మండలంలోని గట్టుప్పల, ఉడతలపల్లి రెవెన్యూ పరిధిలోని వరి, ఇతర పంటలను వ్యవసాయ సహాయ సంచాలకులు ఎల్లయ్య, మండల వ్యవసాయ అధికారి పీ.మల్లేష్‌తో కలిసి సోమవారం పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రస్తుతం వరి పూత, పొట్ట దశలో ఉందని వాటిని సంరక్షించుకోవాడానికి తీసుకోవాల్సిన జాగ్రత్తలను వివరించారు. యాసంగి సీజన్లో వేసిన పంటలను పంట బుకింగ్‌సైట్‌లో వెరిఫికేషన్ చేశారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ విస్తరణ అధికారి శ్రీలేఖ, రైతులు పాల్గొన్నారు.

కవిత జన్మదిన వేడుకలు



నవతెలంగాణ-మిర్యాలగూడ

ఎమ్మెల్సీ కవిత జన్మదిన వేడుకలు సోమవారం క్యాంపు కార్యాలయంలో బీఆర్ఎస్ మహిళా విభాగం ఆధ్వర్యంలో నిర్వహించారు. ఎన్‌బీఆర్ ఫౌండేషన్ చైర్మెన్ నల్లమోతు సిద్ధార్థ కేక్ కట్ చేసి స్వీట్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్వీ రాష్ట్ర కార్యదర్శి ఎండీ. షోయబ్, పట్టణ మహిళా అధ్యక్షురాలు పెండ్యాల పద్మ, మున్సిపల్ వైస్ చైర్మెన్ కుర్ర కోటేశ్వరరావు, కౌన్సిలర్లు ఇలియాజ్, బంటు రమేష్, ఐల వెంకన్న, రమ, తదితరులు పాల్గొన్నారు.

రాజస్థాన్‌లో కవిత పుట్టినరోజు వేడుకలు



రాజస్థాన్‌లో జైపూర్ పట్టణంలో భారత్ జాగృతి ఆధ్వర్యంలో భారత్ జాగృతి వ్యవస్థాపక అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత జన్మదినాన్ని అంగరంగ వైభవంగా నిర్వహించారు. కేక్ కట్ చేసి స్వీట్లు పంచారు. ఈ కార్యక్రమంలో రాజస్థాన్ రాష్ట్ర ఇన్‌చార్జి ఠాగూర్ సంగ్రామ్ సింగ్, గుండబోయిన చందు యాదవ్, జైపూర్ యూత్ తదితరులు పాల్గొన్నారు.

డబుల్ బెడ్‌రూమ్ ఇండ్లను ఆక్రమించిన కాలనీవాసులు

- డబల్ బెడ్ రూమ్ ఇండ్లను ఆక్రమించుకున్న కాలనీవాసులు
- ఇంటి తాళాలు పగులగొట్టి జొరబాటు
- పెట్రోల్ పోసు పోవడానికి ప్రయత్నం..అడ్డుకున్న పోలీసులు
- రెవెన్యూ, పోలీస్ అధికారులు నచ్చ చెప్పిన వినని ప్రజలు

నవతెలంగాణ-దేవరకొండ



గత 20, 30 ఏళ్ల నుండి గుట్టల మీద గుడిసెలలో నివాసముంటున్న మాకు డబల్ బెడ్ రూమ్ ఇండ్లు ఎందుకు ఇవ్వరు? ఇండ్లున్న వారికే డబల్ బెడ్ రూమ్ ఇండ్లు మంజూరు చేశారని నిరసన తెలుపుతూ సోమవారం డబల్ బెడ్ రూమ్ ఇండ్లకు వేసిన తాళాలను పగులగొట్టి జంగాల కాలనీవాసులు ఆక్రమించుకున్నారు. పట్టణంలోని6 వ వార్డులోని జంగాల కాలనీకి చెందిన 30 కుటుంబాలు, 16వ వార్డుకు చెందిన 4 కుటుంబాలు, 19వ వార్డుకు చెందిన 5 కుటుంబాలు డబల్ బెడ్ రూమ్ ఇండ్లను ఆక్రమించుకున్నారు. దేవరకొండ మున్సిపాలిటీ శివారులో, కొండ భీమనపల్లి గ్రామానికి చెందిన స్థలంలో 544 డబల్ బెడ్‌రూమ్ ఇండ్లను నిర్మించారు. వీటిలో 60 డబల్ బెడ్ రూమ్ ఇండ్లను కొండ భీమనపల్లి గ్రామస్తులకు కేటాయించారు. మిగిలిన 484 డబల్ బెడ్ రూమ్ ఇండ్లను రిజర్వేషన్ల ప్రకారం, లాటరీ పద్ధతిలో ఈనెల 2వ తేదీన డ్రా తీశారు. డ్రాలో గుర్తించిన లబ్ధిదారులకు ఇంటి నెంబరు ఇవ్వడంలో ఆలస్యం కావడంతో లబ్ధిదారులు డబల్ బెడ్ రూమ్ ఇండ్లల్లోకి వెళ్లలేదు. 101 మంది డబల్ బెడ్ రూమ్ ఇండ్లకు అర్హులుగా ఉన్నప్పటికీ డ్రాలో వారికి వెళ్లకపోవడంతో గత వారం రోజుల నుండి తహసీల్దార్, ఆర్డీవో కార్యాలయం ముందు ధర్నాలు, నిరసనలు చేపడుతూ గుడిసెల్లో ఉన్న మాకు డబల్ బెడ్ రూములు ఇవ్వాలని డిమాండ్ చేస్తున్నారు. డబల్ బెడ్ రూమ్ ఇండ్ల కోసం 3-4 సార్లు దరఖాస్తులు చేసుకున్నామని, మా గుడిసెలలో ఎవరు సర్వే చేయలేదని అధికారులను నిలదీశారు. మాకు డబల్ బెడ్ రూమ్ ఇండ్లు ఇచ్చేంతవరకు ఈ ఇండ్లలోనే ఉంటామని, వంట సామాగ్రితో సహా తెచ్చుకొని ఆ గదులలో పెట్టుకొని నిరసన తెలిపారు. పోలీసులు, రెవెన్యూ సిబ్బంది నచ్చజెప్పిన వినకపోవడంతో దేవరకొండ డీఎస్పీ నాగేశ్వరరావు ఆధ్వర్యంలో ఎస్సైలు సతీష్, వీరబాబు, యాదయ్య, పోలీసు బలగాలతో డబల్ బెడ్ రూమ్ ఇండ్ల నుంచి ఖాళీ చేయించేందుకు ఎంత ప్రయత్నం చేసినా ఫలించలేదు. డీఎస్పీ నాగేశ్వరరావు, ఆర్డీవో గోపిరామ్ కాలనీవాసులతో చర్చించిన ఫలితం దక్కలేదు. తాము రెవెన్యూ అధికారుల మాటలు నమ్మడం లేదని, కాలయాపన చేస్తూ తమను పట్టించుకోవడం లేదని మహిళలు వాపోయారు. పోలీసులు ఖాళీ చేయాలని ఒత్తిడి చేయడంతో వారిలో ఒక యువకుడు పెట్రోల్ పోసుకోవడానికి ప్రయత్నించడంతో, పోలీసులు అడ్డుకొని పెట్రోల్ సీసాను లాక్కున్నారు. ఇండ్లు ఉన్నప్పటికీ ఇండ్లు మంజూరైన వాటిపై సర్వే చేస్తామని, అర్హులుగా ఉండి ఇండ్లు రాని వారికి ప్రత్యేకంగా ప్రాధాన్యత ఇచ్చి మంజూరు చేస్తామని, డ్రా తీసి లబ్ధిదారులను గుర్తించిన తరువాత మళ్లీ డ్రా తీయలేమని ఆర్డీఓ నచ్చజెప్పారు. అయినా కాలనీవాసులు ఆయా గదిలోనే ఉన్నారు. డబల్ బెడ్ రూమ్ ఇండ్ల యాజమానులు లేదా రెవెన్యూ అధికారులు ఫిర్యాదు చేస్తే తాము అందరిపై కేసు నమోదు చేస్తామని డీఎస్పి నాగేశ్వరరావు తెలిపారు.

మొల్లమాంబ జయంతి వేడుకలు



నార్కట్‌పల్లి

నవతెలంగాణ-నార్కట్‌పల్లి

తొలి తెలుగు కవయిత్రి మొల్లమాంబ 583వ జయంతి ఉత్సవాలు రాష్ట్ర కుమ్మర సంఘం ఆధ్వర్యంలో నార్కట్‌పల్లి కుమ్మర సంఘ భవనంలో సోమవారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి రాష్ట్ర కార్యదర్శి రాధారపు బిక్షపతి హాజరై మొల్లమాంబ చి త్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తొలి తెలుగు కవయిత్రిగా ప్రసిద్ధి చెందినదని, ఆనాటి కాలంలోనే మహోన్నత కలిగిన స్త్రీమూర్తి అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో మండలశాఖ అధ్యక్షులు నిమ్మనగోటి వెంకన్న, ప్రధాన కార్యదర్శి రాధారపు రమేశ్, గౌరవాధ్యక్షులు బొడ్డుపల్లి లింగయ్య, పట్టణశాఖ అధ్యక్షులు రాధారపు యాదగిరి, ప్రధాన కార్యదర్శి మాసంపల్లి సైదులు, మాజీ టీసే అధ్యక్షులు రాధారపు గోపాల్, మండలనాయకులు రాధారపు బిక్షం, రాధారపు మల్లేశం, రాజవరపు శ్రీహరి, నరుకుడుపిందెల నర్సింహ్మా, మాసంపల్లి సురేందర్, మిడిదొడ్డి రాజు, పెనిమల్ల అంజనేయులు, మాసంపల్లి యాదగిరి తదితరులు పాల్గొన్నారు.

చిట్యాలటౌన్ : చిట్యాల పట్టణంలోని కనకదుర్గ సెంటర్లో సోమవారం కవయిత్రి మొల్ల మాంబ జయంతిని శ్రీ భవాని కుమ్మర సంఘం ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఖమ్మం పాటి నరసింహ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో చిట్యాల మున్సిపాలిటీ చైర్మెన్ కోమటిరెడ్డి చిన్న వెంకటరెడ్డి



కొండమల్లేపల్లి

పాల్గొని మాట్లాడారు. తొలి తెలుగు మహిళా కవయిత్రి ఆత్కూరి మొల్ల అని ఆమె సేవలను కొనియాడారు. అనంతరం ఆమె చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మెన్ కూరెళ్ల లింగస్వామి, కౌన్సిలర్లు బెల్లి సత్తయ్య, సిలువేరు మౌనిక శేఖర్, కోనేటి కృష్ణ, జడల చిన్న మల్లయ్య, తాడూరి చంద్రం, బొడ్డుపల్లి సైదులు, బొడ్డుపల్లి చంద్రశేఖర్, ఆరూరి సత్తయ్య, మిడిదొడ్డి శ్రీరాములు, ఏరుకొండ బిక్షం, బొడ్డుపల్లి లింగయ్య తదితరులు పాల్గొన్నారు.

కొండమల్లేపల్లి : తొలి మహిళ కవయిత్రి అయిన ముల్లమాంబ జయంతి వేడుకలను సోమవారం కొండమల్లేపల్లి పట్టణంలోని స్థానిక చౌరస్తా సెంటర్ వద్ద కుమ్మర శాలివాహన సంఘం ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా కవయిత్రి ముల్లమాంబ చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ జయంతి వేడుకల్లో కొండమల్లేపల్లి ఎంపీపీ దూదిపాల రేఖ శ్రీధర్ రెడ్డిలు ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు. ఈ కార్యక్రమంలో వైస్ ఎంపీపీ కాసర్ల వెంకటేశ్వర్లు, మాడుగుల యాదగిరి, నీలకంఠం రాములు, మాజీ ఎంపీటీసీ బొడ్డుపల్లి సైదులు, ఏరుకొండ రాము,బొడ్డుపల్లి శంకర్, ఎంపీటీసీ జగన్ నాయక్, ఉపసర్పంచ్ గంధం సురేష్, వెంకటయ్య , చంద్రయ్య, బొడ్డుపల్లి ముత్యాలు, జంగయ్య, సైదులు, కిరణ్, వేణు తదితరులు పాల్గొన్నారు.

చిట్యాల : తొలి తెలుగు మహిళ కవయిత్రి ఆతుకూరి మొల్ల మాంబ జయంతి వేడుకలను చిట్యాల మండలం వెలిమినేడు గ్రామ శాలివాహన సంఘం ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు.



చిట్యాలటౌన్

పురుషులు మాత్రమే కవులుగా కావ్యాలు, రచనలు చేస్తున్న సమయంలో ఆడది అబల కాదు సబల అని, వారికి ప్రోత్సహామిస్తే పురుషులకు ధీటుగా కావ్య రచనలు చేస్తారని ఆత్మకూరి మొల్లమాంబ నిరూపించారని నేతలన్నారు. ఈ కార్యక్రమంలో నకిరేకల్ నియోజకవర్గ కుమ్మరి సంఘం అధ్యక్షుడు అరూరి శ్రీశైలం ప్రజాపతి, అరూరి నర్సింహ, రమేష్,జంగయ్య, గోపాల్, శ్రీను, నర్సింహా, శ్రీను, భిక్షం, శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

వైభవంగా ధ్వజస్తంభ ప్రతిష్ఠపాన

- ఆలయంలో ప్రతిష్ఠించిన ధ్వజస్తంభం
- పూజలు చేసిన మాజీ మంత్రి జానారెడ్డి

నవతెలంగాణ-పెద్దవూర



మండలంలోని వెల్మగూడెం గ్రామం శివుని దేవస్థానంలో సోమవారం రాజగోపురం శిఖర, ధ్వజస్తంభ పునః ప్రతిష్ఠ మహోత్సవం ఘనంగా జరుపుతున్నారు. వేద మంత్రాల నడుమ ప్రతిష్ఠాపనా కార్యక్రమాలను సర్పంచ్ రావుల శ్రీను, డీవీఎన్.రెడ్డి, దాచిరెడ్డి రాజశేఖర్‌రెడ్డి ఆధ్వర్యంలో వైభవంగా నిర్వహించారు. ఈ ఉత్సావాలకు మాజీ మంత్రి కుందూరు జానారెడ్డి ఆయన తనయుడు జయవీర్ రెడ్డికి ఆలయ పూజారులు పూర్ణ కుంభంతో స్వాగతం పలికారు. అనంతరం ప్రత్యేక పూజలు చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పీ వైస్ చైర్మెన్ కర్నాటి లింగారెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు తుమ్మలపల్లి చంద్రశేఖర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ప్రత్యేక పూజలు నిర్వహించిన చంద్రశేఖర్‌రెడ్డి

శివాలయంలో సోమవారం ధ్వజస్తంభం ప్రతిష్ట ఉత్సవాలు ఘనంగా నిర్వహించారు. ఈ ఉత్సవాలకు కేసీఆర్ ఫౌండేషన్ చైర్మెన్, అల్లు అర్జున్ మామ, బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు కంచర్ల చంద్రశేఖర్‌రెడ్డి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ రావుల శ్రీను, ఉప సర్పంచ్ శ్రీనివాసరావు, డివిఎన్ రెడ్డి, దాచిరెడ్డి రాజశేఖర్‌రెడ్డి, దారెడ్డి ధర్మారెడ్డి, కొట్టే రమాలింగయ్య పాల్గొన్నారు.



ఎమ్మెల్యే నోముల భగత్ పూజలు

మండలం లోని వెల్మగూడెం గ్రామంలో బొడ్డాయి (నాభిశిల), శ్రీ ముత్యాలమ్మ -శ్రీ ఈదమ్మా,శ్రీ శివాలయం ద్వజస్తంభం ప్రతిష్ట ప్రతి కార్యక్రమంలో నాగార్జున సాగర్ ఎమ్మెల్యే నోముల భగత్ పాల్గొని స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ రావుల శ్రీను, జడ్పీ వైస్ ఛైర్మెన్ ఇరిగి పెద్దులు, జడ్పీటీసీ అబ్బిడి కృష్ణారెడ్డి, పీఏసీఎస్ ఛైర్మెన్ గుంటుక వెంకటరెడ్డి, మార్కెట్ చైర్మెన్ జవాజి వెంకటేశ్వర్లు, బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు కర్ణ బ్రహ్మానందరెడ్డి, మండల రైతు సమన్వయ సమితి అధ్యక్షుడు గజ్జల లింగారెడ్డి, రాష్ట్ర నాయకుడు వాసుదేవరెడ్డి పాల్గొన్నారు.

మధ్యాహ్న భోజన కార్మికుల మెనూ చార్జీలను పెంచాలి

- శ్రామిక మహిళా జిల్లా కన్వీనర్ చెరుకు ఏకలక్ష్మి

నవ తెలంగాణ-సూర్యాపేట

మధ్యాహ్న భోజన కార్మికుల మెనూ చార్జీలను పెంచాలని శ్రామిక మహిళా జిల్లా కన్వీనర్ చెరుకు ఏకలక్ష్మి డిమాండ్ చేశారు. సోమవారం స్థానిక జిల్లా విద్యా శాఖ కార్యాలయం దుట నిర్వహించిన ధర్నాలో ఆమె మాట్లాడారు. మధ్యాహ్న భోజన కార్మికులకు గత ఆరు నెలలుగా బిల్లులు రావడంలేదని అన్నారు. కనీసం రూ.1000 వేతనం కూడా రావట్లేదని పేర్కొన్నారు. వారికి ఎలాంటి పిఎఫ్ గాని ఈఎస్ఐ గాని లేదన్నారు. గతంలో రాష్ట్రప్రభుత్వం 2022 మార్చి 15న అదనంగా 2000 పెంచడం జరిగిందన్నారు. కానీ ఇంతవరకు ఆ పెంచిన 2000 ఇవ్వడం లేదని ఆవేదన వ్యక్తంచేశారు.మధ్యాహ్న భోజన జిల్లా ఉపాధ్యక్షులు గీత రుద్రమ్మ మాట్లాడుతూ చాలీచాలని వేతనాలతో తమ జీవితాలను వెలదీస్తున్నామని ప్రభుత్వ పాఠశాలలో నాణ్యమైన ఆహారం మౌలిక వసతులు కల్పించాలని కోరారు. పెరిగిన ధరలతో పోల్చితే ఇప్పుడు కేటాయించిన బడ్జెట్ సరిపోవటం లేదని వారికి అదనంగా బడ్జెట్ కేటాయించాలని డిమాండ్ చేశారు. అనంతరం ఏడీ శైలజ కి వినతి పత్రం



అందజేశారు.ఈ కార్యక్రమంలో వెంకటమ్మ, జయమ్మ,ధనలక్ష్మి, సైదమ్మ,రేణుక, సక్కుబాయి, దేవకమ్మ,ఉపేంద్ర,సుగుణమ్మ, కళావతి, నారాయణమ్మ తదితరులు పాల్గొన్నారు.



కవియిత్రి మోల్లమాంబ జయంతి

నవతెలంగాణ -భువనగిరిరూరల్

మండలంలోని తాజ్ పూర్ గ్రామంలో సోమవారం తొలి తెలుగు మహిళ కావయిత్రి మొల్లమాంబ 583 వ జయంతిని గ్రామ సర్పంచ్ బొమ్మరపు సురేష్ , తాజ్ పూర్ కుమ్మరి సంఘం ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బీఅర్ఎస్ గ్రామశాఖ ర్యాకల శ్రీనివాస్, ఓరుగంటి రమేష్, వార్డుమెంబర్స్ గంజి సందీప్, రామస్వామి, మమతా అరుణ్, సారిక కిరణ్ , బిక్షపతి, బొమ్మరపు వెంకటేష్, బొమ్మరపు ప్రవీణ్, బాలరాజ్, గణేష్ నర్సిహ్మా, చంద్రయ్య, శ్రీశైలం, బాబు, రమేష్, వెంకటేష్, ఉపేందర్, మహేష్ గురుమూర్తి, శేఖర్,వెంకటేష్, బారాస నాయకులు వరిగంటి రమేష్, ర్యాకల నర్సింహా, యాకుబ్, రాజు పాల్గొన్నారు.

బొమ్మలరామరం: మండల కేంద్రంలో కుమ్మరి శాలివాహన సంఘం అధ్యక్షులు బోనం కూర మల్లేష్ , ఆధ్వర్యంలో కవయిత్రి ఆకునూరి మొల్లమాంబ జయంతిని సోమవారం ఘనంగా నిర్వహించారు .ఈ కార్యక్రమానికి స్థానిక ఎంపీపీ చిమ్ముల సుధీర్ రెడ్డి పిఎసిఎస్ చైర్మన్ బాల నర్సయ్య లు ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు .ఈ కార్యక్రమంలో శాలివాన సంఘం గ్రామ శాఖ అధ్యక్షులు బేతాళ లక్ష్మయ్య ,బొమ్మలరామారం ఉప సర్పంచ్ జూపల్లి భరత్ ,టిఆర్ఎస్ మండల సెక్రెటరీ జనరల్ గుర్రాల లక్ష్మారెడ్డి, నాయకులు మైలారం రామకృష్ణ, కట్ట శ్రీకాంత్, బేతాళ శ్రీనివాసులు ,రామకృష్ణ ,బేతాళ పాండు బేతాళ రాములు, తదితరులు పాల్గొన్నారు.

భువనగిరి : పట్టణంలోని కుమ్మరి వాడలో కవయిత్రి మొల్లమాంబ 583 వ జయంతిని సోమవారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమం లో అధ్యక్షులు తాడూరి చంద్రయ్య, చిన్న గారి అంజయ్య, తాడూరి క్రిష్టయ్య, .తాడూరి మల్లేష్, తాడూరినర్సింహా, తాడూరి బిక్షపతి, అశోక్, అంజయ్య గణేష్. కృష్ణ. నర్సింహా. బలరాం. పాల్గొన్నారు.

పూర్వ విద్యార్థుల సమ్మేళనం

నవతెలంగాణ-కోదాడరూరల్

మండల పరిధిలోని గణపవరం గ్రామం జిల్లా పరిషత్ హై స్కూల్ 2002-2007 సంవత్సరం 6వ తరగతి నుండి పదవ తరగతి వరకు గల పూర్వ విద్యార్థుల సమ్మేళనం కార్యక్రమం సోమవారం నిర్వహించారు. ఈ సందర్భంగా పాత జ్ఞాపకాలను గుర్తుకు చేసుకున్నారు. ఉపాధ్యాయులను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో పూర్వ విద్యార్థులు బండి చిన్న కోటయ్య, కత్తి మహేష్, బాలేబోయిన శ్రీను, జంగం సురేష్, గడ్డం సతీష్, గొల్ల నరేష్, పొట్ట నరేష్, గురు లక్ష్మి, చామంతి, ఆండాలు, ఎస్కె.నాగులుమీరా, ధనుంజయ్, వెంకట్రావు, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

దరఖాస్తులకు ఆహ్వానం

నవతెలంగాణ-హుజూర్‌నగర్

హుజూర్‌నగర్‌లోని ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో 2022-2023 విద్యా సంవత్సరంలో తెలుగు బోధించుటకు అతిధి ఆధ్యాపకుని నియమిస్తున్నట్లు కళాశాల ప్రిన్సిపల్ మలిగిరెడ్డి భీమార్జున్‌రెడ్డి సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. పీజీ డిగ్రీలలో 55 శాతం మార్కులను అభ్యర్థులు కలిగి ఉండాలన్నారు. దరఖాస్తులను కళాశాల కార్యాలయంలో స్వయంగా మార్చి 15వ తేదీలోపు సమర్పించాలని పేర్కొన్నారు. పీహెచ్‌డీ, నెట్, సెట్ అర్హతలు ఉన్న అభ్యర్థులకు ప్రాధాన్యత ఉంటుందని తెలిపారు.

టీడీపీ మండలాధ్యక్షునిగానాగయ్య

నవతెలంగాణ-గరిడేపల్లి

తెలుగు దేశం పార్టీ మండల అధ్యక్షునిగా కీసరి నాగయ్య ముదిరాజ్‌ను నియమించినట్లు ఆ పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు జ్ఞానేశ్వర్ ఆదేశానుసారం నియమించినట్లు నల్లగొండ పార్లమెంటు అధ్యక్షుడు నెల్లూరు దుర్గాప్రసాద్, నియోజకవర్గం నాయకుడు మండవ వెంకటేశ్వర్లుగౌడ్ సోమవారం తెలిపారు. ఈ సందర్భంగా నాగయ్య తన ఎన్నికకు సహకరించిన మండల పార్టీ నాయకులు, కార్యకర్తలకు ధన్యవాదాలు తెలియజేశారు.

వీహెచ్‌ఎస్ఎన్‌సీ సమావేశం

నవతెలంగాణ -భువనగిరిరూరల్

మండలంలోని వడపర్తి గ్రామంలో సోమవారం గ్రామ సర్పంచ్ ఎలిమినేటి కృష్ణారెడ్డి ఆధ్వర్యంలో వీహెచ్ఎస్ఎన్‌సీ సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ బీపీ , షుగర్ , క్యాన్సర్ వంటి వ్యాధులు రాకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ ఉపసర్పంచ్ బి మణెమ్మ , వార్డు సభ్యులు , ఏఎన్ఎం కిరణ్మాయి , సునంద , పిఎన్సి , అంగన్వాడి స్కూల్ టీచర్ రజిని , ఆశా వర్కర్లు లలిత , ఐలమ్మ , గ్రామస్తులు పాల్గొన్నారు.

ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత పుట్టినరోజు వేడుకలు

నవతెలంగాణ -నేరేడుచర్ల



భారత జాగృతి అధ్యక్షురాలు,ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత పుట్టినరోజు సందర్భంగా మండల కేంద్రంలోని బీఆర్ఎస్ మండల కార్యాలయంలో మండల అధ్యక్షుడు అరిబండి సురేష్ బాబు,ఎంపీపీ లకుమళ్ళ జ్యోతి మున్సిపల్ చైర్మన్ చందమళ్ళ జయ బాబు,లతో కలసి కేక్ కట్ చేశారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ నాయకులువల్లంశెట్ల రమేష్ బాబు,మండల పార్టీ ప్రధాన కార్యదర్శి యల్లబోయిన లింగయ్య యాదవ్, చిల్లేపల్లి సింగిల్ విండో చైర్మన్ అనంతు శ్రీనివాస్ గౌడ్, కల్లూరు సర్పంచ్ పల్లెపంగ నాగరాజు, మండల%డ% పట్టణ పార్టీ యూత్ అధ్యక్షులు నందిపాటి హిందూజ, పోకబత్తిని రాజేష్ , మార్కెట్ డైరెక్టర్ లంకె పెల్లి నాగార్జున, సోషల్ మీడియా అధ్యక్షులు పోకల వినోద్ కుమార్, పార్టీ సీనియర్ నాయకులు ఆకారం వెంకటేశ్వర్లు, తదితరులు పాల్గొన్నారు.

ఇంటర్మీడియట్ విద్యార్థులకుహాల్ టికెట్లు ఇవ్వాలి

నవతెలంగాణ-సూర్యాపేట

ఈ నెల 15వ తేదీన నుండి 28 వరకు జరిగే ఇంటర్మీడియట్ పరీక్షల సందర్భంగా విద్యార్థులకు ఇబ్బందులు కలగకుండా హాల్ టికెట్లు ఇవ్వాలని రాష్ట్రీయ విద్యార్థి సేన పరిషత్ జిల్లా అధ్యక్షులు చామకురి మహేందర్ డిమాండ్ చేశారు.సోమవారం స్థానిక కార్యక్రమంలో డీఐఈఓ కు వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు ధరావత్ తరుణ్, ధరావ దినేష్, పోతురాజు నవీన్, లావూరి వాసు, గౌతమ్, షరీఫ్, ప్రశాంత్ తదితరులు పాల్గొన్నారు.

పద్మ మృతిపట్ల నివాళులు

నవతెలంగాణ- చివ్వేంల

మండలంలోని మున్యానాయక్ తండా సర్పంచ్ బానోతు బికారి సతీమణి పద్మ అనారోగ్యం తో మరణించింది. ఆమె భౌతికకాయాన్ని సోమవారం స్థానిక శాసనసభ్యులు రాష్ట్ర విద్యుత్ శాఖ మంత్రి జగదీష్ రెడ్డి సందర్శించి పూలమాలవేసి నివాళులర్పించారు. కుటుంబ సభ్యుల కు ప్రగాఢ సానుభూతిని తెలిపారు. ఆయన వెంట బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు జూలకంటి జీవన్ రెడ్డి, జెడ్పిటిసి భూక్య సంజీవ్ నాయక్, నాయకులు, ప్రజాపతినిధులు పాల్గొన్నారు.

లింగమంతుల స్వామి మహోత్సవంలో ఎమ్మెల్యే గాదరి

నవతెలంగాణ-తిరుమలగిరి

తిరుమలగిరి మండలం తొండ గ్రామంలో సోమవారం జరుగుతున్న లింగమంతుల స్వామి మహోత్సవ కార్యక్రమంలో తుంగతుర్తి శాసనసభ్యులు గాదరి కిషోర్ కుమార్ ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ లింగమంతుల స్వామి ఆశీస్సులతో తొండ గ్రామస్తులు సుఖ సంతోషాలతో ఉండాలని కోరారు. గ్రామానికి చెందిన యాదవులు ఎమ్మెల్యేకు ఘన స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో. బి ఆర్ ఎస్ మండల పార్టీ అధ్యక్షులు మున్సిపల్ వైస్ చైర్మన్ సంకేపల్లి రఘునందన్ రెడ్డి, తిరుమలగిరి ఎంపీపీ నెమరుగొమ్ముల స్నేహలత సురేందర్రావు,జడ్పిటిసి దూపటి అంజలి రవీందర్, మాజీ ఎంపీపీ కొమ్మినేని సతీష్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

సీసీరోడ్డు నిర్మాణ పనులు ప్రారంభం

నవతెలంగాణ- అర్వపల్లి



మండలంలోని కోమటిపెల్లి గ్రామంలో ఎన్‌ఆర్ఈజీఎస్ నిధుల కింద మంజూరైన సీసీ రోడ్డు నిర్మాణ పనులను సోమవారం ఎంపీపీ మన్నె రేణుక లక్ష్మి నర్సయ్య యాదవ్ ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో పిఎసిఎస్ చైర్మెన్ కుంట్ల సురేందర్ రెడ్డి సర్పంచ్ జాల నర్సయ్య. ఉప సర్పంచ్ బాసాని గౌరమ్మ గ్రామ శాఖ అధ్యక్షులు గిలకత్తుల విరయ్య. గౌరవ వార్డ్ సభ్యులు గ్రామ పంచాయతీ కార్యదర్శి ,తదితరులు పాల్గొన్నారు.



కృష్ణవేణిలో స్వపరిపాలనా దినోత్సవం

నవతెలంగాణ- నేరేడుచర్ల

పట్టణ కేంద్రంలోని కృష్ణవేణి పాఠశాలలో స్వపరిపాలనా దినోత్సవం నిర్వహించారు. విద్యార్థులు ఉపాధ్యాయులు , అధికారులుగా వ్యవహరించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ యలుక శ్రీనివాస్ రెడ్డి మాట్లాడారు. ఈ కార్యక్రమంలో పాఠశాల డైరెక్టర్లు జగన్మోహన్ రెడ్డి, రమేష్, కట్టా.నలిని,ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

గరిడేపల్లి : మండల పరిధిలోని గడ్డిపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో సోమవారం స్వరిపాలన దినోత్సవాన్ని పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఎం.సువర్ణ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులే ఉపాద్యాయులై తమ తోటి విద్యార్థులకు బోధించారు. విద్యార్థులు వివిధ హోదాలలో ఉపాధ్యాయులుగా, ప్రజా ప్రతినిధులుగా, అధికారులుగా విధులు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు చిన్నప్ప, కృష్ణవేణి, విద్యార్థులు పాల్గొన్నారు.

గుండెపోటుతో ఫీల్డ్ అసిస్టెంట్ మృతి

నవతెలంగాణ- ఆత్మకూరుఎస్



మండల పరిధిలోని కోటపాడు గ్రామానికి చెందిన గ్రామీణ ఉపాధి హామీ ఫీల్డ్ అసిస్టెంట్ మద్దెల ఎల్లయ్య గౌడ్(46). సోమవారం గుండె పోటు తో మృతి చెందాడు. గ్రామంలో రోజు మాదిరిగా కూలీలతో ఉపాధి హామీ పనులు చేయిస్తుండగా ఫీల్డ్ అసిస్టెంట్ యల్లయ్య గౌడ్‌కు చాతిలో నొప్పి రావడం తో చికిత్స నిమిత్తం సూర్యాపేట ఆసుపత్రి తరలిస్తుండగా మార్గ మధ్యలో మృతి చెందాడు. మృతుని కుటుంబాన్ని డీఆర్డీఓ ఏపీడీ పెంటయ్య, ఏపిఓ ఈశ్వర్,సందర్శించి సంతాపం తెలిపారు.మృతునికి భార్య ఇద్దరు కమారులు , కూతురు ఉన్నారు.

లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో ఆర్థిక సహాయం

నవతెలంగాణ- నేరేడుచర్ల

పట్టణంలోని శివాజీ నగర్‌కు చెందిన ఇంజమూరి అరుణ కిడ్నీ వ్యాధితో బాధపడుతున్నాడు. డయాలసిస్ చహాస్పిటల్ ఖర్చుల కోసం లయన్స్ క్లబ్ ఆఫ్ నేరేడుచర్ల ఆధ్వర్యంలో పదివేల రూపాయలు (10,000) ఆర్థిక సహాయం అందజేసినట్లు క్లబ్ అధ్యక్షులు యడవెల్లి సత్యనారాయణ రెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ ఆఫ్ నేరేడుచర్ల కార్యదర్శి చల్లా ప్రభాకర్ రెడ్డి , కోశాధికారి జిలకర , పూర్వాధ్యక్షుడు కందిబండ , క్లబ్ డైరెక్టర్లు కర్రీ సూర్యనారాయణ , లింగబోయిన రామకృష్ణ సభ్యులు , విశ్వనాథ్ , ఎల్లయ్య పాల్గొన్నారు.

ప్రజలు అప్రమతంగా ఉండాలి

నవ తెలంగాణ -బొమ్మలరామారం

దోపిడీలు, అఘాయిత్యాలు చోటు చేసుకోకుండా ప్రజలు అప్రవితంగా ఉండాలని ఎస్ఐ వెంకన్న అన్నారు. మండలంలోని గుడ్డి బావ చౌరస్తా, చీకటిమామిడి రోడ్డుపై పోలీస్ శాఖ ఆధ్వర్యంలో వాహనాలు తనిఖీ నిర్వహించారు. పండుగలకు శుభకార్యాలకు నగలు ధరించిన సమయంలో జాగ్రత్తగా ఉండాలని సూచించారు. ఎవరైనా గ్రామాల్లో కొత్తగా అనుమానస్పదంగా వ్యక్తులు కనిపిస్తే 100కు డయల్ చేసి పోలీసులకు సమాచారం ఇవ్వాలన్నారు.సరైన పత్రాలు లేని వాహనాలను సీజ్ చేశారు. ఈ కార్యక్రమంలో కానిస్టేబుల్ జనార్ధన్,సురేందర్ రెడ్డి, రాజా, సోమేశ్, శ్రావణ్ కుమార్ పాల్గొన్నారు.

'అంగన్‌వాడీల్లో అవసరమైన వస్తువుల్లేక అవస్థలు'

నవతెలంగాణ-మునుగోడు

అంగన్‌వాడీ కేంద్రాలలో అవసరమైన వస్తువు లేక అవస్థలు పడుతున్నామని గర్భిణీలు, బాలింతలు, చిన్నారులు సోమవారం మండల కేంద్రంలోని 1, 4 వ అంగన్‌వాడీ సెంటర్లలో జరిగిన ఆరోగ్య కమిటీ సమావేశంలో గ్రామసర్పంచ్ మిర్యాల వెంకన్న దృష్టికి తీసుకొచ్చారు. అంగన్‌వాడీ కేంద్రాలలో గర్భిణీ, బాలింతలకు అందించే పౌష్టికాహారంకు అంగన్వాడీలకు రావాలంటే కనీస సౌకర్యం లేకపోవడంతో అంగన్వాడి కేంద్రాలకు రావాలంటే రాలేకపోతున్నామని ఆవేదన వ్యక్తం చేశారు. స్పందించిన సర్పంచ్ వెంకన్న మాట్లాడుతూ నూతనంగా అంగన్‌వాడీ భవనం నిర్మాణం చేపట్టేందుకు ప్రభుత్వం నిధులు కేటాయించాలని డిమాండ్ చేశారు. అంగన్వాడి కేంద్రాలలో అన్ని వసతులు సక్రమంగా ఉన్నప్పుడే ప్రభుత్వం నుండి అందిస్తున్న పౌష్టికాహారంను లబ్ధిదారులు సద్వినియోగం చేసుకోగలుగుతారని తెలిపారు. ఇప్పటికైనా ఉన్నతాధికారులు , ప్రజాప్రతినిధులు స్పందించి నూతన అంగన్వాడి కేంద్రాలకు కృషి చేయాలని, లేని పక్షంలో పెద్ద ఎత్తున ఆందోళన చేస్తామని హెచ్చరించారు.

వెంకటేశ్వర స్వామి అనుగ్రహం పొందాలి

నవతెలంగాణ-చింతపల్లి

ప్రతి ఒక్కరు వెంకటేశ్వర స్వామి అనుగ్రహం పొందాలని బీఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు కంకణాల వెంకట్‌రెడ్డి అన్నారు. సోమవారం చింతపల్లి మండలం గొడుకొండ్ల గ్రామంలో శ్రీ అలివేలు మంగా పద్మావతి సమేత వెంకటేశ్వర స్వామి బ్రహ్మోత్సవాలలో ఆయన పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ....దైవ చింతనతో మానసిక ప్రశాంతత లభిస్తుందని తెలిపారు. అనంతరం ఆలయ కమిటీ సభ్యులు ఆయనను శాలువాతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ చైర్మెన్ మల్లొజు జగన్ చారి, ధర్మకర్తలు మాస మంజుల భాస్కర్, అండేకార్ హరి ప్రసాద్, కంకణాల రాజేశ్వర్ రెడ్డి, వేణుగోపాలస్వామి ఆలయం చైర్మన్ కాశగోని యాదయ్య,బిఆర్ఎస్ నాయకులు అండేకార్ అశోక్, తదితరులు పాల్గొన్నారు.

'మహిళలు అన్ని రంగాల్లోనూ ముందుండాలి'

నవతెలంగాణ-నల్లగొండ



మహిళలు అన్ని రంగాల్లో ముందుండాలని జిల్లా జడ్జి దీప్తి, మున్సిపల్ కమిషనర్ రమణాచారి, ఎస్సీ, ఎస్టీ విజిలెన్స్ మానిటరింగ్ కమిటీ మెంబర్, ఐద్వా జిల్లా ప్రధాన కార్యదర్శి పాలడుగు ప్రభావతి, ఐఎంఎ అధ్యక్షురాలు డాక్టర్ సుచరిత అన్నారు. సోమవారం జిల్లా కేంద్రంలో నిర్వహించిన ఉమెన్ ఎంపవరింగ్ లీగల్ అవేర్నెస్ ప్రోగ్రాంలో వారు పాల్గొని మాట్లాడారు. ఈ కార్యక్రమంలో సఖి కన్వీనర్ మందాకిని భరోసా సెంటర్ ఇన్‌చార్జి లావణ్య, హెడ్మాస్టర్ అరుణశ్రీ, మున్సిపల్ మేనేజర్ శైలజ జ్యోతి తదితరులు పాల్గొన్నారు. అనంతరం ప్రభావతిని సన్మానించారు.

కొండమల్లేపల్లిలో రెండు పరీక్షా కేంద్రాలు ఏర్పాటు

నవతెలంగాణ-కొండమల్లేపల్లి

ఈనెల 15వ తేదీ నుంచి జరగబోయేటటువంటి ఇంటర్ ప్రథమ, ద్వితీయ సంవత్సర పరీక్షలకు పట్టణంలో రెండు పరీక్ష కేంద్రాలను ఏర్పాటు చేసినట్లు ఎస్సీ గురుకుల కళాశాల చీఫ్ సూపరిండెంట్ విజయలక్ష్మి సోమవారంఒక ప్రకటనలో తెలిపారు. సాంఘిక సంక్షేమ గురుకుల కళాశాల సెంటర్లో ఇంటర్ మొదటి సంవత్సరం 383 మంది విద్యార్థులు, ద్వితీయ సంవత్సరంలో 390 మంది విద్యార్థులు, మరియు క్రాంతి జూనియర్ కళాశాల సెంటర్లో మొదటి సంవత్సరం 215 మంది విద్యార్థులు, ద్వితీయ సంవత్సరం 170 మంది విద్యార్థులు పరీక్ష రాయనున్నట్లు పేర్కొన్నారు. విద్యార్థులు పరీక్ష సమయానికి ముందే పరీక్ష కేంద్రాల వద్దకు హాజరుకావాలని సూచించారు.

నిధుల దుర్వినియోగంపైన రికార్డుల పరిశీలన

నవతెలంగాణ-కొండమల్లేపల్లి

కొండమల్లేపల్లి మండల పరిధిలోని దోనియాలో గ్రామంలో సర్పంచ్ గ్రామపంచాయతీ నిధులను దుర్వినియోగం చేశారని గ్రామపంచాయతీ వార్డు సభ్యులు గత కొద్ది రోజుల క్రితం జిల్లా ఉన్నతాధికారులకు ఫిర్యాదు చేశారు. సోమవారం ఉన్నతాధికారుల ఆదేశాల అనుసారం కొండమల్లేపల్లి ఎంపీఓ రమేష్ ఆధ్వర్యంలో ధోనియాల గ్రామపంచాయతీ కార్యాలయం నందు సర్పంచి, వార్డు సభ్యుల కార్యదర్శి సమక్షంలో రికార్డులను తనిఖీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఉన్నతాధికారుల ఆదేశాల ప్రకారం రికార్డులను పరిశీలించి గ్రామపంచాయతీ నిధులు దుర్వినియోగం పైన వెంటనే రికార్డులను డీపీఓ ఆఫీసుకు త్వరలో పంపిస్తామని తెలిపారు.ఈ కార్యక్రమంలో సర్పంచ్ కళ్ళు కవిత, వార్డు సభ్యులు, కొండమల్లేపల్లి గ్రామ కార్యదర్శి వీరబాబు, తదితరులు ఉన్నారు.

కర్ణాకర్‌రెడ్డి విగ్రహవిష్కరణ

నవతెలంగాణ-నార్కట్‌పల్లి

మండల పరిధిలోని అమ్మనబోలు గ్రామ పరిధిలోని వెంకటాపురం బీఆరెస్ నాయకుడు నల్ల కర్నాకర్ రెడ్డి ప్రథమ వర్ధంతి సంధర్భంగా వెంకటాపురం గ్రామం వద్ద సోమవారం జడ్పీ చైర్మన్ బండ నరేందర్ రెడ్డి, నల్గొండ గ్రంథాలయ చైర్మెన్ రేగట్టె మల్లికార్జున్ రెడ్డి, ఎంపీపీ సూదిరెడ్డి నరేందర్‌రెడ్డి నల్ల కర్నాకర్ రెడ్డికి నివాళులర్పించి విగ్రహావిష్కరణ చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ బద్ధం వరలక్ష్మీ రాంరెడ్డి, ఉపసర్పంచ్ ఎడమ జాన్‌రెడ్డి, వార్డు సభ్యులు, కుటుంబ సభ్యులు ,గ్రామస్థులు, తదితరులు పాల్గొన్నారు.

'ఎమ్మెల్యేను అరెస్టు చేయాలి'

నవతెలంగాణ-చింతపల్లి

ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్యను వెంటనే అరెస్టు చేయాలని ఎస్సీ మొర్చా జిల్లా ఉపాధ్యక్షులు జంగయ్య అన్నారు. చింతపల్లి మండలంలోని సోమవారం వీటీ నగర్‌లో ఎస్సీ మొర్చ మండల అధ్యక్షలు ఏర్పులా యాదగిరి ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. చిరుమర్తి లింగయ్య బీజేపీ రాష్ట్ర అధ్యక్షులు బండి సంజయ్‌పై అనుచిత వ్యాఖ్యలు చేసినందుకు ఆయన పై చర్యలు తీసుకోవాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ విలేకరుల సమావేశంలో బీజేపీ మండల అధ్యక్షలు శివర్ల రమేష్ యాదవ్, ఎస్టీసెల్ అసెంబ్లీ కన్వీనర్ నేనవత్ సుమన్ నాయక్, స్థానిక బూత్ అధ్యక్షులు పల్లపు శ్రీనివాస్, బాలరాజు, లక్ష్మణ్ సాగర్, క్రాంతి తదితులున్నారు.

వైభవంగా శ్రీ రామలింగేశ్వరస్వామి అగ్నిగుండాలు

- భక్తుల శివనామస్మరణతో మార్మోగిన ఆలయ ప్రాంగణం

నవతెలంగాణ-మోత్కూరు



మున్సిపల్ కేంద్రంలోని శ్రీ రామలింగేశ్వరస్వామి ఆలయ ఉత్సవాల్లో ప్రధాన ఘట్టమైన 'అగ్నిగుండాలు' కార్యక్రమాన్ని సోమవారం ఉదయం సూర్యోదయానికి ముందే భక్తిశ్రద్ధలతో వైభవంగా నిర్వహించారు. పార్వతీ సమేతుడైన శ్రీ రామలింగేశ్వరస్వామి శేష వాహనంపై ఆసీనులై ఆదివారం రాత్రి 11 గంటల నుంచి సోమవారం ఉదయం 6 గంటల వరకు పట్టణంలోని ప్రధాన వీధుల గుండా భక్తుల మేళతాళాలు, భజనలు, మహిళల కోలాటాలు, ఆటపాటలతో అంగరంగ వైభవంగా ఊరేగింపు నిర్వహించారు. అర్చకులు లక్ష్మణమూర్తి, రామలింగం, భిక్షపతి అగ్నిగుండం వద్ద వేదమంత్రాలతో ప్రత్యేక పూజలు నిర్వహించారు. మోత్కూరుతో పాటు పరిసర గ్రామాల నుంచి పెద్ద ఎత్తున తరలివచ్చిన భక్తులు అగ్నిగుండాలు తిలకించి స్వామివారిని దర్శించుకుని పూజలు నిర్వహించారు. భక్తుల శివనామస్మరణతో ఆలయ ప్రాంగణం మార్మోగిపోయింది. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఆయిల్ ఫెడ్ చైర్మెన్ కంచర్ల రామకృష్ణారెడ్డి, మున్సిపల్ చైర్‌పర్సన్ తీపిరెడ్డి సావిత్రిమేఘూరెడ్డి, వైస్ చైర్మెన్ బొల్లెపల్లి వెంకటయ్య, కౌన్సిలర్లు పురుగుల వెంకన్న, కారుపోతుల శిరీష, లెంకల సుజాత, కూరెళ్ల కుమార్, ఆలయ కమిటీ చైర్మెన్ గుండగోని రామచంద్రుగౌడ్, బీఆర్ఎస్ జిల్లా నాయకులు గోరుపల్లి సంతోష్ రెడ్డి, మాజీ సర్పంచ్ బయ్యని పిచ్చయ్య, ఆలయ కమిటీ సభ్యులు కారుపోతుల వెంకన్న, బయ్యని రాజు, పల్లెర్ల వెంకన్నగుప్త, తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా స్వపరిపాలనా దినోత్సవం

నవతెలంగాణ-చిట్యాలటౌన్



చిట్యాలటౌన్

చిట్యాలలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో సోమవారం స్వపరిపాలన దినోత్సవాన్ని నిర్వమించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులుగా శ్రావ్య, విద్యాశాఖ మంత్రిగా శ్రావణ భార్గవి, పార్లమెంట్ సభ్యులుగా రాకేష్, శాసన సభ్యులుగా వినయ్, జెడ్పీ చైర్మెన్‌గా తమన్నా, జిల్లా కలెక్టర్‌గా ఐశ్వర్య, జిల్లా విద్యాశాఖ అధికారిగా శరణ్య, మున్సిపల్ చైర్మెన్‌గా ఉమారాణి, ఎస్ఎంసీ చైర్మెన్‌గా అఖిల, వివిధ పాత్రలు పోషించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు మాధవి, ఎస్ఎంసీ చైర్మెన్ పోలేపల్లి సత్యనారాయణ, ఎస్ఎంసీ వైస్ చైర్మెన్ నేలపట్ల రాణి సంతోష్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

డిండి : డిండి మండలంలోని చెరుకుపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల లో సోమవారం స్వపరిపాలన దినోత్సవం ఘనంగా నిర్వహించారు. విద్యాశాఖ మంత్రి గా పావని, కలెక్టర్‌గా శ్రావణి, జెడ్పీ చైర్మన్‌గా రాఘవి, డి ఇ ఓ గా అజయ్, హెడ్ మాస్టర్ గా ఆనంద్ వ్యవహరించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు అడపాల రాంరెడ్డి, సర్పంచ్ సుధామణి వెంకటరెడ్డి, గ్రామ పెద్దలు జంగారెడ్డి, కృష్ణారెడ్డి, ఉపాధ్యాయులు తిరుపతయ్య, జయరాజు, సృజన, వేణు, ప్రభావతి, ధనమ్మ, లాల్ సింగ్, రాహూఫ్ తదితరులు పాల్గొన్నారు.

ఆలేరురూరల్ : మండలంలోని మందనపల్లి ప్రాథమిక పాఠశాలలో సోమవారం స్వపరిపాలన దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులు ప్రధానోపాధ్యాయులుగా పంగ శివ. ఎంఈఓ గా మనీషా. ఉపాధ్యాయులుగా సిరి చందన. మేఘమాల. శివ మణికంఠ అలరించారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ కోటగిరి పండరి. ఉపాధ్యాయులు మధు. ఎండి సయ్యద్. ఎస్ఎంసి చైర్మన్ ఎల్లేష్ తదితరులు పాల్గొన్నారు.

భువనగిరి : పట్టణంలో 23వ వార్డు ఇందిరానగర్ బోయవాడ ప్రభుత ప్రాథమిక పాఠశాలలో సోమవారం స్వపరిపాలనా దినోత్సవం నిర్వహించారు. విద్యార్థులు అధికారులుగా, ఉపాధ్యాయులు, ప్రజాప్రతినిధులుగా వ్యవహరించారు.



డిండి

అనంతరం ప్రతిభకనబర్చిన విద్యార్థులకు బహుమతులు ప్రదానం చేశారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ పడిగెల రేణుక ప్రదీప్ , ప్రధానోపాధ్యాయుడు వెంకట్ రెడ్డి గారు ఉపాధ్యాయులు శ్రీదేవి హిందూమతి తల్లిదండ్రులు ఐలాపురం బాబు రాజేశ్వరి శ్రీలత రాజలింగం లక్ష్మి వెంకటేష్ విద్యార్థుల విద్యార్థులు పాల్గొన్నారు.

క్యాలెండర్ ఆవిష్కరణ

నతెలంగాణ -భువనగిరిరూరల్

పబ్లిక్ హెల్త్ మెడికల్ ఎంప్లాయిస్ యూనియన్ 3194 క్యాలెండర్‌ను సోమవారం కలెక్టర్ కార్యాలయంలో జిల్లా వైద్య శాఖ డాక్టర్ మల్లికార్జున్ రావు ఆవిష్కరించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా విచ్చేసినటువంటి పబ్లిక్ హెల్త్ మెడికల్ ఎంప్లాయిస్ యునియన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బొందుగుల వెంకట్ రెడ్డి హాజరై మీడియాతో మాట్లాడారు. ఈ కార్యక్రమంలోఆ యూనియన్ యాదాద్రి భువనగిరి జిల్లా అధ్యక్షులు అహ్మద్ జమాల్ షరీఫ్ ఫరూఖి,జిల్లా ప్రధాన కార్యదర్శి మల్లికార్జున్‌మధు,మోహన్ సాయిరెడ్డి ఇస్తారి,కుంట సురేష్,కిస్టయ్య, మహిళ నాయకులు సత్యవతి,భవాని,వాణి వసంత,సుజాత యూనియన్ సభ్యులు పాల్గొన్నారు.

రవికి పరామర్శ

నవతెలంగాణ -ఆలేరురూరల్

మండలంలోని శారాజపేట గ్రామానికి చెందిన బీఆర్ఎస్ సీనియర్ నాయకులు మండల మాజీ వైస్ ఎంపీపీ బెంజరం రవి రోడ్డు ప్రమాదంలో గాయపడగా డీసీసీబీచైర్మెన్ గొంగిడి మహేందర్ రెడ్డి సోమవారం వారి ఇంటికి వెళ్లి ఆరోగ్య పరిస్థితి అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ బండ పద్మ పర్వతాలు, గ్రామ శాఖ అధ్యక్షులు బండ మహేందర్ ,జిల్లా సీనియర్ నాయకులు మొరిగాడి అశోక్ ,సోషల్ మీడియా మండల కన్వీనర్ మురిగాడి శ్రీనివాస్ ,వార్డు సభ్యులు దూడల శ్రీధర్ ,లక్ష్మయ్య ,ఎల్లయ్య ,కిష్టయ్య, లక్ష్మణ్ ,సిద్దయ్య ,మల్లయ్య, వీరస్వామి ,లక్ష్మయ్య తదితరులు పాల్గొన్నారు.

కల్వకుంట్ల కవిత జన్మదిన వేడుకలు

నవతెలంగాణ- ఆలేరు టౌన్

ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత జన్మదిన వేడుకలను సోమవారం మండల కేంద్రంలో విద్యార్థి విభాగం అధ్యక్షుడు బింగి గణేష్ ఆధ్వర్యంలో జెడ్పీహెచ్ఎస్‌లో మానసిక వికలాంగ విద్యార్థుల సమక్షంలో కేక్ కట్ చేసి ఘనంగా నిర్వహించారు. ముఖ్య అతిథులుగా మున్సిపల్ చైర్మెన్ వస్పరి శంకరయ్య హాజరై విద్యార్థులకు కేక్ తినిపించి ,బిస్కెట్స్ పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో వైస్ చైర్మెన్ మోరిగాడి మాధవి వెంకటేష్, బి ఆర్ ఎస్ పట్టణ అద్యక్షులు పుట్ట మల్లేష్ ,పత్తి వెంకటేష్, భాను,ఆడెపు బాలస్వామి, పూల శ్రావణ్,ముదిగొండ శ్రీకాంత్,దయ్యాల సంపతు , తదితరులు పాల్గొన్నారు.



ఒత్తిడి లేకుండా పరీక్షలు రాయాలి

నవతెలంగాణ - భువనగిరి

పదవ తరగతి విద్యారులంతా ఒత్తిడి లేకుండా ఇష్టం తో పరీక్షలు రాయాలని స్టాన్ ఫోర్డ్ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ కర్తాల శ్రీనివాస్ అన్నారు. స్టాన్ఫోర్డ్ కళాశాల్లో ఎస్ఎఫ్ఐ నిర్వహించిన జిల్లా స్థాయి టాలెంట్ టెస్ట్‌లో ప్రతిభ కనబర్చిన వారికి సోమవారం అభినందన సభ ఆ సంఘం పట్టణ అధ్యక్షులు ఈర్ల రాహుల్ అధ్యక్షతన నిర్వహించారు . ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులు ఆందోళన చెందకుండా ఇష్టపడి చదవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో శ్రీ సాయి ప్రశాంతి విద్యానికేతన్ హై స్కూల్ ప్రిన్సిపల్ తోటకూరి యాదయ్య, ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి వనం రాజు, కార్యదర్శి చింతల శివ, ఎమ్ సాయికుమార్ విద్యార్థులు, , ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

దర్గా అభివృద్ధి

నవతెలంగాణ - భువనగిరి

పట్టణంలోని 8వ వార్డులో, ఖాజీ మైల్లో గల, జమీల్ బహిద్ దర్గా కు పురావస్తు శాఖ సంబంధించిన అధికారులు, దర్గా అభివృద్ధి కోసం సోమవారం మున్సిపల్ కమిషనర్ ,నాగిరెడ్డి ఆధ్వర్యంలో పురావస్తు శాఖ ఇంజనీర్లు కొలతలు వేసుకున్నారు. ఈ కార్యక్రమంలో పురావస్తు శాఖ ఇంజనీరింగ్ అధికారి, నర్సింగ్ నాయక్. మున్సిపల్ కమిషనర్, నాగిరెడ్డి , వార్డు కౌన్సిలర్ పంగ రెక్క స్వామి . ఇంజనీర్, కో ఆప్షన్ సభ్యులు, ఇట్టబోయిన సబిత గోపాల్ , పురావస్తు శాఖ అధికారులకు సన్మానం చేశారు. సిబ్బంద,శంకర్ నాయక్, భాగ్యశ్రీ, వినోద్ ,భువనగిరి, పురావస్తు శాఖ. ముస్లిం కమ్యూనిటీ సభ్యులు, జలీల్, జబ్బర్ ,మొహిన్, బబ్లు పాల్గొన్నారు.